మనం

అనంతపురం/శ్రీ సత్యసాయి జిల్లా

ఆదివారం - 8 - నవంబర్ - 2026 : పేజీలు 8

రాయదుర్గంలో తెలుగుదేశం మరోసారి ప్రభంజనం సృష్టించింది

➲ ఈ విజయం చంద్రబాబు, లోకేష్‌బాబులకు అంకితం : ఎమ్మెల్యే కాలవ



రాయదుర్గం నవంబర్ 7మనంన్యూస్ : స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ మరోసారి ప్రభంజనం సృష్టించిందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. 2024 ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా తాను ప్రజల ముందుకు వెళ్లినప్పుడు గతంలో ఎన్నడూ లేని విధంగా 42 వేల ఓట్ల భారీ మెజారిటీతో ప్రజలుతనను గెలిపించారని


మిగతా 2లో

మంత్రి పయ్యావుల కేశవ్‌కి కృతజ్ఞతలు తెలిపిన

విజయం సాధించిన కూటమి అభ్యర్థులు



ఉరవకొండ నవంబర్ 7 మనంన్యూస్ : ఉరవకొండ నియోజకవర్గ పరిధిలోఎంపీటీసీ ఎన్నికల్లో ఘనవిజయంసాధించిన కూటమి అభ్యర్థులందరూ ఎన్నికల రిటర్నింగ్ అధికారుల నుంచి విజయ ధ్రువీకరణ పత్రాలు అందుకున్న అనంతరం, ఉరవకొండలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీ పయ్యావుల కేశవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని



మిగతా 2లో

ప్రశాంతంగా జడ్పిటిసి,ఎంపీటీసీ ఓట్లు లెక్కింపు...





ధర్మవరం నవంబర్ 7, మనంన్యూస్: ధర్మవరం మండల వ్యాప్తంగా 13 ఎంపీటీసీ స్థానాలతో పాటు ఒక జడ్పిటిసి స్థానాన్ని లెక్కింపు చేశారు. ఈనెల 5న స్థానిక సమస్త ఎన్నికలు 13 ఎంపీటీసీ స్థానాలతో పాటు ఒక జడ్పిటిసి స్థానం నిర్వహించిన పోలింగ్ లో 34,780 మంది ఓటర్లకు గాను 27,993 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆ ప్రజా తీర్పును... ధర్మవరం పట్టణములోని ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాలలో ధర్మవరం, బత్తలపల్లి ముదిగుబ్బ తాడిమర్రి మండలాలకు సంబంధించి జడ్పిటిసి, ఎంపీటీసీ అభ్యర్థుల ఓట్లు లెక్కింపు కార్యక్రమాన్ని

మిగతా 2లో

- తెదేపా4, బిజెపి1, వైకాపా6, జనసేన1....
- స్వల్ప మెజార్టీతో గొట్లూరు ఎంపీటీసీ స్థానాన్ని తెదేపా కైవసం..
- ఎన్నికల కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ సతీష్ కుమార్..
- కనగానపల్లి, చెన్నై కొత్తపల్లి మండల తెదేపా,వైకాపా కార్యకర్తల మధ్య ఘర్షణ...
- రంగ ప్రవేశం చేసి జనాన్ని చెదరగొట్టిన పోలీసులు...
- రేగాటిపల్లి ఎంపీటీసీ స్థానం లెక్కింపులో ఉత్కంఠ
- 2 ఓట్లు తేడాతో విజయం వరించిన జనసేన అభ్యర్థి రమణమ్మ

జడ్పీటీసీ,ఎంపీటీసీ కౌంటింగ్ కేంద్రాల వద్ద భారీగా బందోబస్తు,

➲ పటిష్ట భద్రతా చర్యలు చేపట్టిన ఎస్పీ జగదీష్





అనంతపురం నవంబర్ 7 మనం బ్యూరో : శనివారం నిర్వహించిన పరిషత్ ఎన్నికల కౌంటింగ్ కేంద్రాల వద్ద అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశాడు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలుజరగకుండాపటిష్ట భద్రతచర్యలుచేపట్టాడు. జిల్లావ్యాప్తంగా అనంతపురం,గుంతకల్లు కళ్యాణదుర్గం రెవెన్యూ డివిజన్ల పరిధిలో కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా వాటిని ఎప్పటికప్పుడు ఎస్పీ పర్యవేక్షిస్తూ తన సిబ్బందిని అలర్ట్ చేశాడు. కౌంటింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహించే పోలీసు సిబ్బందికి చేయాల్సినవి చేయ కూడని వాటిపై ప్రత్యేక బ్రీఫింగ్ చేసాడు.ఎన్నికల కౌంటింగ్, ఫలితాల అనంతరం శాంతిభద్రతలకు విఘాతం కలిగించకూడదు....జిల్లాలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల కౌంటింగ్, ఫలితాల అనంతరం ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రతి ఒక్కరూ శాంతియుతంగా వ్యవహరించాలని ఎస్పీ సూచించారు. కౌంటింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాలు, ప్రధాన కూడళ్ల వద్ద ఎవరూ గుంపులుగా గుమిగూడరాదని, పోలీసుల సూచనలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలిపారు.ఎన్నికల ఫలితాల అనంతరం అనుమతి లేకుండా ర్యాలీలు, ఊరేగింపులు, సభలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. రోడ్లపై ర్యాలీలు నిర్వహించి వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగించడం, ప్రజలకు ఇబ్బందులు కలిగించడం వంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.బాణాసంచా కాల్చడం, డీజేలు ఏర్పాటు చేయడం వంటి వాటిపై నిషేధం అమల్లో ఉంటుందని తెలిపారు. విజయోత్సవాల పేరుతో ఇతరులను రెచ్చగొట్టేలా నినాదాలు చేయడం,

మిగతా 2లో





కూడేరు జాతీయ రహదారిపై

ఘోర రోడ్డు ప్రమాదం

➲ ఆటోను వెనుక నుంచి ఢీకొన్న లారీ.. పలువురికి తీవ్ర గాయాలు.. ఒకరు మృతి చెందినట్లు సమాచారం





కూడేరు నవంబరు 7 (మనంన్యూస్) ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై వెంకట్రాంరెడ్డి కాలనీ తాండ గంగన్నతోటసమీపంలో శనివారం ఘోర రోడ్డు ప్రమాదం

మిగతా 6లో



ప్రశాంతంగా జడ్పిటిసి, ఎంపీటీసీ ఓట్లు లెక్కింపు...



ప్రశాం తంగా శనివారం ఎన్నికల నిర్వహణ అధికారులు లక్ష్మానాయక్, డిడిఓ శ్రీనివాసులు, ఎంపీడీవో వెంకటేష్ణ నిర్వహించారు. ముందుగా చిగిచెర్ల ఎంపిటిసి స్థానాన్ని లెక్కింపు చేయగా మిడతల నాని వైసీపీ అభ్యర్థికి 1173 ఓట్లు రాగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థి రత్నమ్మకు 2105 ఓట్లు రావడంతో తన ప్రత్యర్థి పై 932 ఓట్లు సాధించి విజయకేతనం ఎగురవేశారు.పోతుకుంట వైసీపీ అభ్యర్థి భోగి శ్రీనివాస్ రెడ్డికి 954 ఓట్లు రాగా బిజెపి పార్టీ అభ్యర్థి అంగజాల రాజుకు 1270 ఓట్లు రావడంతో తన ప్రత్యర్థి పై 316 ఓట్లు సాధించి విజయకేతనం ఎగురవేశారు. మల్కాపురం వైసీపీ అభ్యర్థి బిల్లే శివయ్యకి 671 ఓట్లు



రాగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కప్పల కాటమయ్యకు 1606 ఓట్లు, జనసేన అభ్యర్థి రాజశేఖర్ కు 596 రావడంతో తన ప్రత్యర్థి పై 548 ఓట్లు సాధించి విజయకేతనం ఎగురవేశారు. గొట్లూరు వైసీపీ అభ్యర్థి సుధీర్ కుమార్ రెడ్డికి 1573 ఓట్లు రాగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థి శ్రీనివాసుల కు 1606 ఓట్లు రావడంతో తన ప్రత్యర్థి పై 33 ఓట్లు సాధించి విజయకేతనం ఎగురవేశారు. తుమ్మల వైసీపీ అభ్యర్థి దివాకర్ రెడ్డికి 769 ఓట్లు రాగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కృష్ణారెడ్డి కు 672 ఓట్లు రావడంతో తన ప్రత్యర్థి పై 97 ఓట్లు సాధించి విజయకేతనం ఎగురవేశారు. కుణుతూరు వైసీపీ అభ్యర్థి తాడిమర్రి లక్ష్మీదేవికి 966 ఓట్లు రాగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థి శిరీషకు 762 ఓట్లు రావడంతో తన ప్రత్యర్థి పై 203 ఓట్లు సాధించి విజయకేతనం ఎగురవేశారు. రావులచెరువు వైసీపీ అభ్యర్థి రమాదేవికి 716 ఓట్లు రాగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థి స్రవంతి కు 1330 ఓట్లు రావడంతో తన ప్రత్యర్థి పై 614 ఓట్లు సాధించి విజయకేతనం ఎగురవేశారు. రేగాటిపల్లి వైసీపీ అభ్యర్థికి 770 ఓట్లు రాగా జనసేన పార్టీ పార్టీ అభ్యర్థి కు 772 ఓట్లు రావడంతో తన ప్రత్యర్థి పై 02 ఓట్లు సాధించి విజయకేతనం ఎగురవేశారు.దర్శనమల వైసీపీ అభ్యర్థి బొజ్జప్పకు 1080 ఓట్లు రాగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మల్లికార్జునకి 1030 ఓట్లు రావడంతో తన ప్రత్యర్థి పై 72 ఓట్లు సాధించి విజయకేతనం ఎగురవేశారు.

ఏలకుంట్ల వైసీపీ అభ్యర్థి గని నాయక్ కి 1199 ఓట్లు రాగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బాలాజీ నాయక్ కు 1110 ఓట్లు రావడంతో తన ప్రత్యర్థి పై 89 ఓట్లు సాధించి విజయకేతనం ఎగురవేశారు.మల్లా కాలువ వైసీపీ అభ్యర్థి పల్లె భార్గవికి 819 ఓట్లు రాగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అనితకు 980 ఓట్లు, అదేవిధంగా కాంగ్రెస్ అభ్యర్థి సుధారాణికు ఓట్లు రావడంతో తన ప్రత్యర్థి పై 161 ఓట్లు సాధించి విజయకేతనం ఎగురవేశారు. ధర్మపురి వైసీపీ అభ్యర్థి చంద్రశేఖర్ రాజుకి 609 ఓట్లు రాగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థి శ్రీనివాసరాజుకు 501 ఓట్లు రావడంతో తన ప్రత్యర్థి పై 102 ఓట్లు సాధించి విజయకేతనం ఎగురవేశారు.

ఉత్కంఠంగా గొట్లూరు... పొతుకుంట... గొట్లూరు ఎంపీటీసీ స్థానం కు తెలుగుదేశం పార్టీ తరపున బరిలో నిలిచిన శ్రీనివాసులు, పార్టీ అభ్యర్థి సుధీర్ కుమార్ రెడ్డి మధ్య ఉత్కంఠంగా ఓట్లు లెక్కింపు కొనసాగింది. స్వల్ప మెజార్టీ రావడంతో అధికారులు రెండవసారి లెక్కింపు చేశారు. లెక్కింపు చేసిన అనంతరం 26 ఓట్లు తేడాతో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి విజయం సాధించారు. విధంగా పోతుకుంట ఎంపీటీసీ బిజెపి అభ్యర్థి అంగజాల రాజు ఓటమి చెందినట్లు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. దీంతో ఆ గ్రామ ఎంపిటిసి పరిధిలో వైకాపా పార్టీ అభ్యర్థి భోగి శ్రీనివాస్ రెడ్డి అనుచరులు బాన సంచాలుపేల్చిసంబరాలుచేసుకున్నారు. తప్పుడు సమాచారంతో వైకాపా నాయకులు కార్యకర్తలు డీలపడ్డారు. అనంతరం 316 ఓట్ల ఆదిక్యంతో బిజెపి ఎంపీటీసీ అభ్యర్థి అంగజాల రాజు విజయ్ కేతనం ఎగురవేశారు.

పోలింగ్ లెక్కింపు కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎస్పీ... శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అపరమతంగా ఉండాలని డి.ఎస్.పి జగన్నాథ్ రాజుకు సూచించారు. బాలురు జూనియర్ కళాశాల మైదానంలో కనగానపల్లి చెన్నే కొత్తపల్లి



మండలాలకు చెందిన తెలుగుదేశం వైకాపా పార్టీలకు చెందిన కార్యకర్తలు ఒకరిపై ఒకరు దూషించుకోవడంతో ఆ జనాన్ని పోలీసులు చెదరగొట్టారు.

రేగాటపల్లి ఎంపీటీసీ స్థానం లెక్కింపులో ఉత్కంఠ... రేగాటపల్లి ఎంపీటీసీ స్థానానికి వైకాపా తరపున లక్ష్మీదేవి, జనసేన పార్టీ తరపున రమణమ్మలు బరిలో దిగారు. ఓట్లు లెక్కింపు ప్రక్రియలో భాగంగా ఇరువురికి సమాన ఓట్లు రావడంతో రాజకీయం వేడెక్కింది. ఒక్క ఓటు తేడా ఉండడంతో ఇరు పార్టీల మధ్య రాజకీయం వేడెక్కింది. మళ్లీ రీకౌంటింగ్ చేయగా.. వైకాపా పార్టీ అభ్యర్థికి 770 ఓట్లు రాగా, జనసేన పార్టీ అభ్యర్థికి 772 ఓట్లు రావడంతో రెండు ఓట్లు తేడా మధ్య జనసేన ఎంపీటీసీ స్థానాన్ని కైవసం చేసుకుంది.ని ధర్మవరం జడ్పిటిసి ఫలితాలు రాత్రి 9:24 అయినప్పటికీ ఇంకా లెక్కింపు జరుగుతుంది.





జడ్పీటీసీ, ఎంపీటీసీ కౌంటింగ్ కేంద్రాల వద్ద భారీగా బందోబస్తు

కవ్వింపు చర్యలకు పాల్పడటం, ప్రత్యర్థులపై దాడులు చేయడం లేదా బెదిరింపులకు పాల్పడటం సహించేది లేదన్నారు.ఎన్నికల ఫలితాలు ఏ విధంగా ఉన్నప్పటికీ ప్రజాస్వామ్య స్ఫూర్తితో విజేతలు మరియు ఓడిన వారు సంయమనం పాటించాలని, ఇతరులు ఫలితాలను గౌరవించాలని ఎస్పీ సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నాలు చేసినా, సోషల్ మీడియా ద్వారా రెచ్చగొట్టే పోస్టులు, తప్పుడు ప్రచారం చేసినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ పటిష్టమైన బందోబస్తు చర్యలు చేపట్టిందని, ప్రజల భద్రతకు భంగం కలిగించే ఏ చర్యనైనా ఉపేక్షించబోమని స్పష్టం చేశాడు.





రాయదుర్గంలో తెలుగుదేశం మరోసారి ప్రభంజనం సృష్టించింది

గుర్తు చేశారు.దాదాపు 30 ఏళ్ల తర్వాత రాయదుర్గం రూరల్ మండలంలోని ఎంపీటీసీ స్థానాలతో పాటు జడ్పీటీసీ స్థానాన్ని కూడా తెలుగుదేశం పార్టీ ఈసారి కైవసం చేసుకుందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులు, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, గత రెండేళ్లుగా రాయదుర్గం నియోజకవర్గ అభివృద్ధి కోసం తాను నిరంతరం చేస్తున్న కృషి వెరసి పార్టీకి ఘన విజయాన్ని అందించాయన్నారు. అదేవిధంగా కూటమి పార్టీలు బలపరిచిన డి.హీరేహాళ్ మండల జడ్పీటీసీ స్థానానికి బీజేపీ అభ్యర్థి వన్నూరుస్వామి విజయం సాధించడం శుభపరిణామమన్నారు. ఆ మండలంలోని మొత్తం 13 ఎంపీటీసీ స్థానాల్లోనూ తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు విజయం సాధించడం ద్వారా అక్కడ పార్టీ నాయకత్వం అత్యంత బలంగా ఉందని నిరూపితమైందన్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల ప్రజా పరిషత్తులనూ కూటమి కైవసం చేసుకుందని తెలిపారు. ప్రస్తుతం ప్రకటించిన రెండు జడ్పీటీసీ స్థానాలతో పాటు, మిగిలిన మూడు జడ్పీటీసీ స్థానాలను కూడా కూటమి కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో తెలుగుదేశం పార్టీ సాధించిన ఈ విజయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు, యువ నాయకుడు నారా లోకేష్బాబులకు అంకితం చేస్తున్నట్లు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ప్రకటించారు.



మంత్రి పయ్యావుల కేశవ్‌కి కృతజ్ఞతలు తెలిపిన విజయం సాధించిన కూటమి అభ్యర్థులు

వివిధ మండలాలకు చెందిన కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు కూడా పార్టీ కార్యాలయానికి చేరుకుని మంత్రి పయ్యావుల కేశవ్ ను కలిసి తమ ఆనందాన్ని పంచుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ, ఈ విజయాలు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తల సమష్టి కృషికి నిదర్శనమని, ప్రజలు కూటమి ప్రభుత్వంపై ఉంచిన నమ్మకానికి ప్రతిబింబమని పేర్కొన్నారు. విజయం సాధించిన ఎంపీటీసీ అభ్యర్థులందరూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, తమ తమ ప్రాంతాల అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని సూచించారు.





జమ్మలబండ ఎంపీటీసీగా డి. శ్రీనాథ్ మూర్తి



జమ్మలబండలో కూటమి జయకేతనం

గుడిబండ, నవంబర్ 7 మనంన్యూస్ : గుడిబండ మండల పరిధిలోని జమ్మలబండ గ్రామపంచాయతీ ఎంపీటీసీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి డి.శ్రీనాథ్‌మూర్తి ఘన విజయం సాధించారు. ఎన్నికల ఫలితాల్లో తన సమీప ప్రత్యర్థి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిపై 566 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఓట్ల లెక్కింపులో కూటమి అభ్యర్థి డి. శ్రీనాథ్ మూర్తికి మొత్తం 1,663 ఓట్లు రాగా, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి 1,097 ఓట్లు వచ్చాయి. దీంతో శ్రీనాథ్ మూర్తి 566 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించినట్లు ఎన్నికల ఫలితాలు వెల్లడించాయి. జమ్మలబండ గ్రామపంచాయతీ పరిధిలో ఎంపీటీసీ ఎన్నికల సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులుతమ తమస్థాయిలో ప్రచారం నిర్వహించి ఓటర్ల మద్దతు కోరారు.గ్రామాల్లో ఇంటింటి ప్రచారం, నాయకులు, కార్యకర్తల సమావేశాలు నిర్వహిస్తూ ఓటర్లను కలుసుకున్నారు. ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం నిర్వహించిన ఓట్ల లెక్కింపులో కూటమి అభ్యర్థి డి. శ్రీనాథ్ మూర్తికి అధిక సంఖ్యలో ఓట్లు రావడంతో ఆయన విజయం ఖరారైంది.ఫలితాలు వెలువడిన వెంటనే కూటమి నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. తమ అభ్యర్థి విజయంపై ఆనందం వ్యక్తం చేస్తూ శ్రీనాథ్ మూర్తికి అభినందనలు తెలియజేశారు.ఎన్నికల్లో తనకు మద్దతుగా నిలిచిన ఓటర్లకు, ప్రచారంలో పాల్గొన్న నాయకులకు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ ఎంపీటీసీ పరిధిలోని గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.గ్రామాల్లో తాగునీరు, రహదా రులు, పారిశుద్ధ్యం, విద్య, వైద్యం తదితర మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలని కోరారు. ప్రజలుతనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టు కుంటూ గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని పలు వురు అభిప్రాయ పడ్డారు.మొత్తంగా జమ్మలబండ గ్రామ పంచాయతీ ఎంపీటీసీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి డి. శ్రీనాథ్ మూర్తి 566 ఓట్ల మెజార్టీతో విజయం సాధించడంస్థానికంగాచర్చనీయాంశంగా మారింది.

అవగహనతోనే కాన్సర్ డ్రగ్స్ పర్యావరణం పరిరక్షణ అడ్డుకట్ట

– విద్యార్థులకు క్యాన్సర్, డ్రగ్స్, పర్యావరణంపై అవగాహన సదస్సు



కుందుర్పి నవంబర్ 7 మనంన్యూస్ : సమాజంలోవిద్యార్థులు కాన్సర్ డ్రగ్స్ పర్యావరణం పరిరక్షణను అరికట్టాలంటే ముందు విటిపైన మనకు అవగాహన కల్గినపుడే ఆచరణలో అరి కట్టడం సాధ్యంని , ఆదిశగా ముందుకు పయనిం చాలని విద్యార్థులకు ప్రజలకు కుందుర్పి బూషి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్,టి, అరుణ పిలుపు నిచ్చారు. మండల కేంద్రమైన కుందుర్పిలోని బూషి డిగ్రీ కళాశాలలో శనివారం ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్యాన్సర్, డ్రగ్స్, పర్యా వరణంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అరుణ, అధ్యాపకులు మాట్లాడుతూ .విద్యార్థులకు పలు సూచనలు చేశారు.క్యాన్సర్ పై అవగాహన: ముందస్తు గుర్తింపే మేలు: శరీరంలో ఏదైనా అసాధారణ మార్పు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలిపారు. ఆరోగ్యకరమైన అలవాట్లు: పొగాకు, మద్యానికి దూరంగా ఉండి, పోషకాహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా క్యాన్సర్‌ముప్పునుతగ్గించుకోవచ్చుఅని పేర్కొన్నారు. అపోహలు వద్దు: క్యాన్సర్ అంటేనే మరణం కాదు, ప్రారంభ దశలో గుర్తిస్తే పూర్తిగా నయం అవుతుందనివిద్యార్థులు గ్రహించాలని సూచిం చారు. డ్రగ్స్‌పై అవగాహన:జీవితాన్ని నాశనం చేస్తాయి:డ్రగ్స్ఒక్కసారి అలవాటు అయితే చదువు, ఆరోగ్యం, కుటుంబం అన్నీ నాశనం అవుతాయి అని చెప్పారు.స్నేహితుల ఒత్తిడికి లొంగవద్దు: ఎవరైనా బలవంతం చేసినా, సరదా కోసమైనా డ్రగ్స్‌కు దూరంగా ఉండాలిని సూచించారు. బాధ్యతగా ఉండాలి: డ్రగ్స్ వాడే వారిని చూస్తే కుటుంబ సభ్యులకు, పోలీసులకు తెలియజేసి సమాజాన్ని కాపాడాలి.పర్యావరణంపై అవగాహన: ప్లాస్టిక్‌కు నో చెప్పాలి: ప్లాస్టిక్ వాడకాన్నితగ్గించి, పర్యావరణాన్ని కాపాడుకోవాలి. మొక్కలు నాటాలి: ప్రతి విద్యార్థి కనీసం ఒక మొక్క నాటి సంర క్షించాలని పిలుపునిచ్చారు.పరిశుభ్రత పాటించాలి: చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా, పరిస రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలిని కోరారు. ఈ సదస్సులో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పలు సందేహాలనునివృత్తి చేసుకున్నారు.ఈ కార్యక్రమం లో ఎన్,ఎస్,ఎస్,పిఓ, నరేష్, హనుమంత రాయుడు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద బాధితులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి

విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న



కూడేరు నవంబరు 7 (మనంన్యూస్): ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండల కేంద్రంలో శని వారం ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి కుటుంబాన్ని, గాయపడిన బాధితులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు.కూడేరు గ్రామానికి చెందిన వలస కూలీలు, అలాగే ప్యాపిలి గ్రామానికి చెందిన యువకుడు రెడ్డి పనుల నిమిత్తం ఆటోలో అనంతపురంవెళుతుండగా, వెనుక నుంచి వేగంగా వచ్చిన లారీ ఆటోను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రామాంజ నేయులు అక్కడికక్కడే మృతి చెందగా, పలువురు కూలీలుతీవ్రంగాగాయపడ్డారు. క్షతగాత్రులకు కాళ్లు, చేతులు విరిగి తీవ్ర గాయాలయ్యాయని, వారినిఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారని తెలిపారు.పేద కుటుంబానికి చెందిన మృతుడు రామాంజనేయులు ఇంటికి పెద్ద దిక్కు కావడంతో రామాంజనేయులుమృతితోఆ కుటుంబం జీవనా ధారం కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబానికి రూ. 15లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించడంతో పాటు, ప్రమాదంలో గాయపడి చికిత్స పొం దుతున్న ప్రతి ఒక్కరికీ రూ. 10లక్షల చొప్పునఆర్థికసహాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. బాధిత కుటుంబాలకు తక్షణ ఆర్థిక భరోసాకల్పించి,మెరుగైన వైద్య చికిత్స అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పెద్దన్న విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో విహెచ్‌పి ఎస్ జిల్లా నాయకులుముత్యాలు,ఎంఆర్పీఎస్ జిల్లా ఉపాధ్య క్షులు లక్ష్మన్న, ఎంఎస్పీ మాజీ జిల్లా అధ్యక్షులు బండారుకదిరప్ప,ఎంఆర్పీఎస్‌నాయకులు గురు స్వామి, నరసింహులు, నగేశ్, పరమేశ్ తదితరులు గాయపడిన వారిని పరామర్శించడం జరిగింది.

తమ్మడేపల్లి 1 వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి శ్రీమతి సునీతరాఘవేంద్ర ఘన విజయం



అమరాపురం, నవంబర్ 07,మనంన్యూస్: అమరాపురం మండలం తమ్మడేపల్లి 1 ఎంపీటీసీ స్థానం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన శ్రీమతి సునీత రాఘవేంద్ర విజయం సాధించారు. మడకశిర పట్టణంలోని ప్రభుత్వ ఒకేషనల్ కళాశాలలో శనివారం జరిగిన ఓట్లు లెక్కింపులో తమ్మడేపల్లి 1 వైసీపీ ఎంపీటీసీ అభ్యర్థి శ్రీమతి సునీత సమీప ప్రత్యర్థి టిడిపి అభ్యర్థి త్రివేణి పై 63 ఓట్లుతో ఘన విజయం సాధించారు. తమ్మడేపల్లి 1 ఎంపీటీసీగా గెలుపొందిన శ్రీమతి సునీత రాఘవేంద్ర ఎన్నికల రిటర్నింగ్ అధికారి సయ్యద్ హఫీజుల్లా ద్వారా గెలుపు డిక్లరేషన్ ను అందు కున్నారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ శ్రీమతి సునీతరాఘవేంద్ర మాట్లాడుతూ తన విజయం కోసం గత వారం రోజులుగా పాటుపడిన వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, జగనన్న సైనికులకు ముఖ్యంగా ఓటరుదేవుళ్ళకుప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

నిడగల్లు క్షేత్రంలో ఘనంగా శని త్రయోదశి ప్రత్యేక పూజలు

– అన్న ప్రసాదం దాతలు కొపురం విజయకుమార్

– దేవస్థానం ప్రధాన అర్చకులు హతీష్ బట్టర్



అమరాపురం, నవంబర్ 07, మనంన్యూస్: అతి పురాతనంగా వెలసిన శ్రీ క్షేత్రం నిడగల్లు కొండలో వెలసిన శ్రీయోగ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో శని త్రయోదశి సందర్భంగా శనివారం ప్రత్యేక విశేష పూజలు నిర్వహించినట్లు దేవాలయం ప్రధాన అర్చకులు హరీష్ బట్టర్ తెలిపారు. ఉదయం స్వామి వారికి వివిధ అభిషేకములు,కుంకుమర్చనలు జరిపి, వివిధ రకాల పూలు, పూలమాలల తో ప్రత్యేక అలంకరణ చేసి, స్వామి వర్ల ఉత్సవ మూర్తులను పల్లకిలో కూర్చుండబెట్టి ప్రత్యేక పూజలు జరిపి ప్రకారో త్సవంలో భాగంగా భక్తులు దేవాలయం చుట్టూ ప్రదీక్షణలు నిర్వహించి తమ మొక్కుబడిని తీర్చుకున్నారు. అనంతరం స్వామి వారికి నైవేద్యం సమర్పించి మహా మంగళ హారతి, తీర్థ ప్రసాదం వితరణ చేసారు. ఈ సందర్భంగా అమ రాపురం నకు చెందిన ప్రముఖ వ్యాపారనేత కొపురం విజయ్ కుమార్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాదం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఈ ప్రాంత వాసులే కాక కర్నాటక, ఉమ్మడి అనంతపురం జిల్లాలకుచెందిన వివిధ ప్రాంతాలనుండి అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



వైద్య ఖర్చులకు రూ.20 వేలు సహాయం

అనంతపురం, నవంబర్ 7 మనంన్యూస్ : నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో ఒంగోలు నగరంలో అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న ఓకుటుంబానికి ట్రస్ట్‌చైర్‌పర్సన్ డాక్టర్ ఎస్.నిర్మలమురళి ఆధ్వర్యంలో రూ.20 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమానికి ట్రస్ట్ సభ్యులు కల్లమడి రవీంద్రనాథ్ సహాయం అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ.. నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ సేవలు అనంతపురం జిల్లాలోనే కాకుండా అవసరం, ఆపద అని తెలిసిన బాధితులకు ఏ ప్రాంతంలో ఉన్నా.. సహాయం అందించడానికి ట్రస్ట్ సభ్యులు కృషి చేస్తున్నారని తెలిపారు. ఒంగోలు నగరంలోని జడ్పీ కాలనీలో నివాసం ఉంటున్న సుమంత్, అరుణకుమారి దంపతులు వీరికి ఇద్దరు చిన్నారులు ఉన్నారు.సుమంత్ ఓగ్రానైట్ షాప్‌లోమేనేజర్‌గా పనిచేస్తూ జీవనం సాగించే వారన్నారు.సుమంత్‌కు పార్కిన్సన్ అనే అరుదైన వ్యాధి సోకడంతో మంచానికే పరిమితమయ్యాడన్నారు. కాళ్లు చేతులు వణుకుతూ, వ్యక్తి సహాయం లేనిదే లేవలేని స్థితిలోకి చేరుకున్నాడన్నారు. వైద్యులను సంప్రదించగా అతనికి ఆపరేషన్ చేయాలని, దాదాపు రూ.40 లక్షల వరకు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపినట్లు చెప్పారు. ఆర్థిక ఇబ్బందులతో ఉన్న ఆ కుటుంబానికి నిత్యసురభిచారిటబుల్ ట్రస్ట్ కొంత అండగా నిలిచింది. మొదట ట్రస్ట్ సభ్యుల సహకారంతో రూ.60 వేల వరకు ఆర్థిక సహాయం వారి ఖాతాలోకి జమ చేశారు.ఆసుపత్రిలో వైద్య ఖర్చులకు గాను మరొకసారి 20 వేల రూపాయలు వారి ఖాతాలోకిజమ చేసినట్లునిర్మలమురళి తెలిపారు.అవసరంలోనూ ఆపద లోనఉన్న పేదలకు వీలున్న ప్రతి ఒక్కరు సహాయం చేయాలని ఆమె కోరారు.





కేంద్ర రైల్వే సహాయమంత్రి సోమన్నకు ఘన సన్మానం

- ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీలు



మడకశిర, నవంబర్ 07,మనంన్యూస్: కేంద్ర రైల్వేశాఖ సహాయ మంత్రి వి. సోమన్నకు ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తిలు కలసి శాలువా కప్పి పూల హారం వేసి ఘనంగా సన్మానించారు. శనివారం కేంద్రమంత్రి మడకశిర ప్రాంతంలో జరుగుతున్న రైల్వే లైన్ పనులు, మడకశిరలోని రైల్వే స్టేషన్ నిర్మాణం పనులు పరిశీలించేందుకు మడకశిరకు వచ్చిన సందర్భంగా వారు ఘన స్వాగతం పలికారు. మర్యాద పూర్వకంగా కలసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మడకశిర నగర పంచాయతీ చైర్మన్ శ్రీమతి జి. రాధ, కూటమి టిడిపి, జనసేన, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అమరాపురం 1 టిడిపి ఎంపీటీసీ అభ్యర్థి రాఘవేంద్ర ఘన విజయం



అమరాపురం, నవంబర్ 07,మనంన్యూస్: మండలకేంద్రమైన అమరాపురం 1 తెలుగు దేశం పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి టీ. రాఘవేంద్ర ఘన విజయం సాధించారు. మడకశిర పట్టణంలోని ప్రభుత్వ ఒకేషనల్ కళాశాలలో శనివారం జరిగిన జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ఓట్లు లెక్కింపులో అమరాపురం ఎంపీటీసీ 1వ స్థానం నుండి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన టి. రాఘవేంద్ర సమీప ప్రత్యర్థి వైసీపీ అభ్యర్థి గాదిరప్పపై 210 ఓట్లు మెజార్టీతో ఘన విజయం సాధించారు. అమరాపురం 1 ఎంపీటీసీగా టి. రాఘవేంద్ర ఎన్నికల రిటర్నింగ్ అధికారి సయ్యద్ హఫిజుల్లా చేతుల మీదుగా గెలుపు డిక్లరేషన్ ను అందుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీటీసీగా ఘన విజయం సాధించిన టి. రాఘవేంద్ర మాట్లాడుతూ తన గెలుపుకు బాధ్యతగా పాటుపడిన కూటమి టిడిపి, జనసేన, బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు యావన్మశీది ఓటర్ దేవుళ్ళకు పేరు పేరున ఎంపీటీసీ రాఘవేంద్ర ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

లేపాక్షి-4లో టీడీపీ ఘన విజయం

- 648 ఓట్ల మెజారిటీతో శివశంకరయ్య గెలుపు



లేపాక్షి, నవంబర్ 07, మనంన్యూస్: లేపాక్షి ఎంపీటీసీ-4 స్థానంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి శివశంకరయ్య ఘన విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి వైఎస్సార్సీపీ అభ్యర్థిపై 648 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందారు.పోలింగ్ ఫలితాల ప్రకారం టీడీపీకి 995 ఓట్లు, వైఎస్సార్సీపీకి 347 ఓట్లు వచ్చాయి. నోటాకు 12 ఓట్లు నమోదుకాగా, 13 ఓట్లు చెల్లనివిగా గుర్తించారు. మొత్తం 1,367 ఓట్లు పోలయ్యాయి.విజయం అనంతరం ఎంపీటీసీ-4 సభ్యుడిగా ఎన్నికైన శివశంకరయ్య అధికారుల చేతుల మీదుగా గెలుపు ధ్రువీకరణ పత్రం (డిక్లరేషన్) అందుకున్నారు. ఈ విజయంతో టీడీపీ శ్రేణుల్లో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి.

మడకశిర మండలం అన్నివర్గాల ప్రజల రుణం తీర్చుకుంటా..!

- మండల అభివృద్ధికి అంకితభావంతో పని చేస్తా
- ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటా..
- మండల ప్రజలకు ప్రతిఒక్కరికి పేరుపేరున హృదయపూర్వక కృతజ్ఞతలు
- మడకశిర జడ్పీటీసీ గుండుమల చంద్రప్ప



మడకశిర,నవంబర్ 07,మనంన్యూస్: ఈ ఎన్నికల్లో నన్ను ఆదరించి, ఆశీర్వదించి అఖండ మెజార్టీతో గెలిపించిన మడకశిర మండలం అన్నివర్గాల ప్రజలకు, ప్రతి ఓటరు దేవుళ్ళకు పేరు పేరున మడకశిర కూటమి తెలుగుదేశం పార్టీ జడ్పీటీసీ గుండుమల చంద్రప్ప హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. మడకశిర ఒకేషనల్ కళాశాలలో శనివారం జరిగిన జడ్పీటీసీ, ఎంపీటీసీ ఓట్లు లెక్కింపులో మడకశిర మండలం తెలుగుదేశం పార్టీ జడ్పీటీసీ అభ్యర్థిగా పోటీ చేసిన చంద్రప్ప అత్యధిక ఓట్లు మెజార్టీతో ఘన విజయం సాధించారు.మడకశిర జడ్పీటీసీగా తనను గెలిపించి, ప్రజాసేవకు మరో అవకాశం కల్పించిన మండల ప్రజలందరికీ నూతన జడ్పీటీసీ గుండుమల చంద్రప్ప తన రెండు చేతులు జోడించి మరొక్కసారి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు తనకు అప్పగించినమహోత్తరబాధ్యతను ఎంతో గౌరవంగా స్వీకరిస్తున్నానని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా మండల భివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూసీఎం నారా చంద్రబాబు నాయుడు దీవెనలతో, మంత్రి నారా లోకేష్ బాబు ఆశీస్సులతో, ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామిల ప్రత్యేక కృషితో తన విజయానికి సహకరించిన మండలశీలోని ప్రతి ఒక్కరికీ రుణపడి ఉంటానన్నారు. ఈ ఎన్నికల సమయంలో తనకు అండగా నిలిచిన కూటమి టిడిపి, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువత, మహిళలు, వివిధ ప్రజా సంఘాలు, కుల సంఘాల నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.మడకశిర నియోజక వర్గంలోని టిడిపి నాయకులు,పసుపు సైనికులు అందించిన సహకారం, కార్యకర్తలు చేసిన క్షేత్ర స్థాయి ప్రచారం, అభిమానులు చూపిన ఆదరాభి మానాలు తన విజయానికి ఎంతో దోహద పడ్డాయన్నారు.ఈ విజయం తన వ్యక్తిగత విజయం మాత్రమే కాదని,మడకశిర మండల ప్రజలు తనపై ఉంచిన విశ్వాసానికి, పార్టీ శ్రేణుల సమష్టి కృషికి దక్కిన ఫలితమని చంద్రప్ప అభివర్ణించారు. ఈ ఎన్నికల్లో తనకు మద్దతుగా నిలిచిన వారితో పాటు ఓటు వేయని వారందరినీ సమానంగా గౌరవిస్తూ,మండలంలోని ప్రతి ప్రాంతాన్ని సమదృష్టితో అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు.జడ్పీటీసీగా బాధ్యతలు చేపట్టిన అనంతరం మండలంలో నెలకొన్న మౌలిక వసతుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తానన్నారు. తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, అంతర్గత రహదారుల అభివృద్ధి, వీధి దీపాల ఏర్పాటు, దోమల నివారణ, ప్రజారోగ్య పరిరక్షణ వంటి అంశాలపై దృష్టి సారిస్తానన్నారు. మండలంలోని ప్రతి గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ప్రజలకు భరోసా ఇచ్చారు. అలాగే మండలంను అభివృద్ధి దిశగా తీర్చిదిద్దుతూప్రశాంత వాతావరణంతో తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలకు ప్రాధాన్యత ఇవ్వసున్నట్లు గుండుమల చంద్రప్ప తెలిపారు. యువతకు మెరుగైన అవకాశాలు, మహిళలకు సురక్షితమైనవాతావరణం, వృద్ధులకు అవసరమైన సౌకర్యాలు కల్పించే దిశగా తన వంతు బాధ్యతగా పని చేస్తానని ఆయన వెల్లడించారు. మడకశిర మండల భివృద్ధిలో ప్రజలను భాగస్వాములను చేస్తూ,వారిసూచనలు,సలహాలకు తగిన ప్రాధాన్యత ఇస్తానన్నారు. పదవి అనేది హోదా కోసం కాదని, ప్రజలకు సేవ చేసేందుకు లభించిన బాధ్యతగా భావిస్తున్నానని జడ్పీటీసీ గుండుమల చంద్రప్ప తెలిపారు.ఎన్నికల సమ యంలో ప్రజలకు ఇచ్చిన మాటలను గుర్తుంచు కుని, సాధ్యమైనంత త్వరగా అభివృద్ధిపనులకు కార్యాచరణ రూపొందిస్తాన న్నారు. మండల స్థాయి అధికారులతో సమన్వ యం చేసుకుంటూ, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటానని చంద్రప్ప తెలిపారు. మడకశిర మండలంను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకుప్రతిఒక్కరి సహకారంఅవసరమని, ప్రజలు తనకు అందించిన ఆదరాభిమానాలను ఎప్పటికీ మరచిపోనని జడ్పీటీసీఅన్నారు.తనపై ఉంచిన నమ్మకాన్ని అభివృద్ధి పనుల రూపంలో నిలబెట్టుకుంటానని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేస్తూ మండల సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉంటానని మాజీసర్పంచ్,తెలుగుదేశం పార్టీ క్లస్టర్ కో కన్వీనర్ జడ్పీటీసీ గుండుమల చంద్రప్ప స్పష్టం చేశారు.

ప్రాదేశిక ఎన్నికల్లో టిడిపి విజయకేతనం

- 5 ఎంపీటీసీ స్థానాల్లో తెదేపా గెలుపు



బత్తలపల్లి,నవంబర్ 7 మనంన్యూస్: ప్రాదేశిక ఎన్నికలలో టిడిపి విజయకేతనం ఎగరవేసింది. మండలంలో 7 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగగా నిజాయితీ ఎంపీటీసీ స్థానాలు తెలుగుదేశం పార్టీ కైవాసం చేసుకోగా రెండు స్థానాలు మాత్రమే వైకాపా గెలుచుకుంది. ధర్మవరంలో ఓట్ల లెక్కింపు కార్యక్రమం నిర్వహించగా తెదేపా బలపరిచిన బత్తలపల్లి-1 దండు పోతక్క 29 ఓట్లు గెలుపొందింది, అలాగే బత్తలపల్లి-2 నరిశెట్టి మౌనిక 830, బత్తలపల్లి-3 కోళ్లమరం లక్ష్మీదేవి 302, దంపెట్ల బాలకొండ దీపిక 301, ఓబులాపురం కప్పల నారప్ప 404 విజయం సాధించారు.మొదటి నుండి ఆదిత్యంలో... ఓట్ల లెక్కింపు ప్రారంభమైన మొదటి రౌండ్ నుంచే తెదేపా అభ్యర్థులు ఆధిక్యంలో కొనసాగుతూ విజయాన్ని సొంతం చేసుకున్నారు. ?కార్యకర్తల సంబరాలు: విజయం ఖాయం కావడంతో పార్టీ కార్యకర్తలు, నాయకులు బాణస ంచా కాల్చి, మిఠాయిలు పంచుకుంటూ జయహో





తెలుగుదేశం అంటూ నినాదాలతో హోరెత్తిం చారు.?ఈ విజయం ప్రజానుకూల పాలనకు, నాయకులు, కార్యకర్తల అలుపెరగని శ్రమకు నిదర్శనమనిస్థానిక నేతలు స్పష్టం చేశారు."ప్రజలు మా పార్టీపై ఉంచిన నమ్మకానికి ఈ విజయం ఒక నిదర్శనం. మండలం అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి మరింత బాధ్యతాయుతంగా పనిచేస్తా మన్నారు.ఈ విజయంతో స్థానిక నాయకుల్లో కొత్త ఉత్సాహం నిండగా, మండల వ్యాప్తంగా పసుపు పండుగ వాతావరణం నెలకొంది.

మినర్వా పాఠశాలలో ఘనంగా దీపావళి వేడుకలు

అనంతపురం నవంబర్ 7 మనంన్యూస్: స్థానిక అశోక్ నగర్ లోని మినర్వా ఇంగ్లీష్ మీడి యం హైస్కూల్ లో ముందస్తు దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది. విద్యార్థులు సంప్రదాయ దుస్తులతో ఆకట్టు కొన్నారు. కరస్పాండెంట్ భాస్కరరెడ్డి మాట్లాడుతూ దీపావళి పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి, అజ్ఞానంపై జ్ఞానం సాధిం చిన విజయానికి ప్రతీక అని సంబంధిత పౌరాణిక్యాల్ని వరించారు. ఈ పండుగను ఆనందోత్సాహాల మధ్య జరు పుకోవడంతోపాటు తగిన జాగ్రత్తలతో పర్యావరణ పరి రక్షణకు ప్రాధన్యత ఇవ్వాలని, కాలుష్యరహిత దీపా వళిని జరుపు కోవాలని విదార్థులకు సూచించారు. ఈ వేడుకల్లో భాగంగా పాఠశాల ఆవరణలో



బాణాసంచాను వెలిగించి ఆనందోత్సా హంతో కార్యక్రమం ముగిసింది. ఈ వేడుకలలో పాఠశాల ఉపాధ్యాయులు, నిద్యార్థులు పాల్గొన్నారు.

గుడిబండ మండలం అన్నివర్గాల ప్రజల రుణం తీర్చుకుంటాం..!

■ మండల అభివృద్ధికి అంకిత భావంతో పనిచేస్తాం ■ మండల ప్రజలకు ప్రతిఒక్కరికి పేరుపేరున హృదయపూర్వక కృతజ్ఞతలు

■ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిలబెట్టుకుంటాం..■ గుడిబండ జడ్పీటీసీ శ్రీమతి లక్ష్మీదేవమ్మ కెఎన్ పల్లి సురేష్



మడకశిర,నవంబర్ 07,మనంన్యూస్: ఈ ఎన్నికల్లో తన మాతృమూర్తి శ్రీమతి లక్ష్మీదేవమ్మను ఆదరించి, ఆశీర్వదించి అఖండ మెజార్టీతో గెలిపించిన గుడిబండ మండలం అన్నివర్గాల ప్రజలకు, ప్రతి ఓటరు దేవుళ్ళకు పేరు పేరున గుడిబండ కూటమి తెలుగుదేశం పార్టీ జడ్పీటీసీ శ్రీమతి లక్ష్మీదేవమ్మ తనయుడు కెఎన్ పల్లి సురేష్ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియ జేశారు. మడకశిర ఒకేషనల్ కళాశాలలో శనివారం జరిగిన జడ్పీటీసీ, ఎంపీటీసీ ఓట్ల లెక్కింపులో గుడిబండ మండలం తెలుగుదేశం పార్టీ జడ్పీటీసీ అభ్యర్థిగా పోటీ చేసిన శ్రీమతి లక్ష్మీదేవమ్మ అత్యధిక ఓట్లు మెజార్టీతో ఘన విజయం సాధించారు.గుడిబండ జడ్పీటీసీగా తన మాతృమూర్తిని గెలిపించి, ప్రజాసేవకు మరో అవకాశం కల్పించిన మండల ప్రజలందరికీ నూతన జడ్పీటీసీ తన రెండు చేతులు జోడించి మరొక్కసారి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు తనకు అప్పగించిన మహోత్తర బాధ్యతను ఎంతో గౌరవంగా స్వీకరిస్తున్నానని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా మండల భివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం నారా చంద్రబాబునాయుడు దీవెనలతో, మంత్రి నారా లోకేష్ బాబు ఆశీస్సులతో, ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తిల ప్రత్యేక కృషితో తన తల్లి విజయానికి సహకరించిన మండలంలోని ప్రతి ఒక్కరికీ రుణపడి ఉంటానన్నారు. ఈ ఎన్నికల సమయంలో తమకు అండగా నిలిచిన కూటమి టిడిపి, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువత, మహిళలు, వివిధ ప్రజా సంఘాలు, కుల సంఘాల నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మడకశిర నియోజక వర్గంలోని టిడిపి నాయకులు,పసుపు సైనికులు అందించిన సహకారం, కార్యకర్తలు చేసిన క్షేత్రస్థాయి ప్రచారం, అభిమానులు చూపిన ఆదరాభిమానాలు తన విజయానికి ఎంతో దోహదపడ్డాయన్నారు. ఈ విజయం తమ వ్యక్తిగత విజయం మాత్రమే కాదని,గుడిబండ మండల ప్రజలు తనపై ఉంచిన విశ్వాసానికి, పార్టీ శ్రేణుల సమష్టి కృషికి దక్కిన ఫలితమని సురేష్ అభివర్ణించారు. ఈ ఎన్నికల్లో తనకు మద్దతుగా నిలిచిన వారితో పాటు ఓటు వేయని వారందరినీ సమానంగా గౌరవిస్తూ, మండలంలోని ప్రతి ప్రాంతాన్ని సమదృష్టితో అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు.జడ్పీటీసీగా బాధ్యతలు చేపట్టిన అనంతరం మండలంలో నెలకొన్న మౌలిక వసతుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తానన్నారు. తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, అంతర్గత రహదారుల అభివృద్ధి, వీధి దీపాల ఏర్పాటు, దోమల నివారణ, ప్రజారోగ్య పరిరక్షణ వంటి అంశాలపై దృష్టి సారిస్తానన్నారు.మండలంలోని ప్రతి గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ప్రజలకు భరోసా ఇచ్చారు. అలాగే మండలంను అభివృద్ధి దిశగా తీర్చిదిద్దుతూప్రశాంత వాతావరణంతో తీర్చిదిద్దేం దుకు అవసరమైన చర్యలకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు కెఎన్ పల్లి సురేష్ తెలిపారు. యువతకు మెరుగైన అవకాశాలు, మహిళలకు సురక్షితమైన వాతావరణం, వృద్ధులకు అవసరమైన సౌకర్యాలు కల్పించే దిశగా తమ వంతు బాధ్యతగా పని చేస్తామని ఆయన వెల్లడించారు. గుడిబండ మండల భివృద్ధిలో ప్రజలను భాగస్వాములను చేస్తూ, వారి సూచనలు, సలహాలకు తగిన ప్రాధాన్యత ఇస్తానన్నారు. పదవి అనేది హోదా కోసం కాదని, ప్రజలకు సేవ చేసేందుకు లభించిన బాధ్యతగా భావిస్తున్నానని జడ్పీటీసీ తనయుడు సురేష్ తెలిపారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాటలను గుర్తుంచుకుని, సాధ్యమైనంత త్వరగా అభివృద్ధి పనులకు కార్యాచరణ రూపొందిస్తామ న్నారు. మండల స్థాయి అధికారులతో సమన్వయం చేసుకుంటూ, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటామ ని సురేష్ తెలిపారు. గుడిబండ మండలంను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరమని, ప్రజలు తమ కు అందించిన ఆదరాభిమానాలను ఎప్పటికీ మరచిపోమని జడ్పీటీసి లక్ష్మీదేవమ్మ తనయుడు అన్నారు. తమ పై ఉంచిన నమ్మకాన్ని అభివృద్ధి పనుల రూపంలోనిలబెట్టుకుంటామని,ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగాపనిచేస్తూమండల సమగ్ర అభివృద్ధికి కట్టుబడిఉంటామని జడ్పీటీసీ శ్రీమతి లక్ష్మీదేవమ్మ తనయుడు, తెలుగుదేశం పార్టీ రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి కెఎన్ పల్లి సురేష్స్పష్టం చేశారు.

లేపాక్షి-1లో వైఎస్సార్‌సీపీ హవా.. 142 ఓట్ల ఆధిక్యంతో ఎం. శ్యామల విజయం



లేపాక్షి,నవంబర్ 07,మనంన్యూస్: లేపాక్షి మండలం ఎంపీటీసీ-1 స్థానంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఎం. శ్యామల విజయంసాధించారు. ఎన్నికల ఓట్ల లెక్కింపులో మొదటి నుంచి ఆధిక్యం కనబరిచిన ఆమె, తన సమీప ప్రత్యర్థి టీడీపీ అభ్యర్థిపై 142 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.పోలింగ్ ఫలితాల ప్రకారం వైఎస్సార్‌సీపీకి 574 ఓట్లు రాగా, తెలుగుదేశం పార్టీకి 432 ఓట్లు, బీజేపీకి 207 ఓట్లు లభించాయి. నోటాకు 14 ఓట్లు నమోదుకాగా, 99 ఓట్లు చెల్లనివిగా గుర్తించారు. మొత్తం 1,326 ఓట్లు పోలయ్యాయి.142 ఓట్ల ఆధిక్యంతో ఎం. శ్యామల ఎంపీటీసీ-1 స్థానాన్ని కైవసం చేసుకోవడంతో వైఎస్సార్‌సీపీ శ్రేణుల్లో ఆనందం వ్యక్తమైంది. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆమెకు అభినందనలు తెలిపారు.

లేపాక్షి-3లో వైఎస్సార్‌సీపీ జెండా.. 84 ఓట్ల ఆధిక్యంతో సయ్యద్ ఆయేషా గెలుపు



లేపాక్షి, నవంబర్ 07,మనం న్యూస్: లేపాక్షి మండలంలోని ఎంపీటీసీ-3 స్థానంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి సయ్యద్ ఆయేషావిజయం సాధించారు. ఎన్నికల్లో ప్రధాన పార్టీల మధ్య పోటీ నెలకొనగా, ఓట్ల లెక్కింపులో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి 84 ఓట్ల ఆధిక్యంతో తన సమీప ప్రత్యర్థిపై గెలుపొందారు.ఓట్ల వివరాలను పరిశీలిస్తే వైఎస్సార్‌సీపీకి 504 ఓట్లు, తెలుగుదేశం పార్టీకి 420 ఓట్లు, బీజేపీకి 232 ఓట్లు వచ్చాయి. నోటాకు 5ఓట్లు నమోదుకాగా, 52ఓట్లు చెల్లనివిగా గుర్తించారు. మొత్తం 1,206 ఓట్లు పోలయ్యాయి.దీంతో ఎంపీటీసీ-3 స్థానాన్ని వైఎస్సార్‌సీపీ కైవసం చేసుకుంది. సయ్యద్ ఆయేషా విజయంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆమెకు అభినందనలు తెలిపారు

మేళవాయి పంచాయతీ టిడిపి ఎంపీటీసీ అభ్యర్థి జె. నారాయణ గౌడ ఘన విజయం



మడకశిర , నవంబర్ 07,మనంన్యూస్: మడకశిర మండలం, మేళవాయి పంచాయతీ తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి జె.నారాయణగౌడ ఘన విజయం సాధించారు. మడకశిర పట్టణంలోని ప్రభుత్వ ఒకేషనల్ కళాశాలలో శనివారం జరిగిన జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపులో మేళవాయి పంచాయతీ ఎంపీటీసీ స్థానం నుండి కూటమి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన జె. నారాయణగౌడ సమీప ప్రత్యర్థి వైసీపీ అభ్యర్థి పై 350 ఓట్లు మెజార్టీతో ఘన విజయం సాధించారు. మేళవాయి ఎంపీటీసీగా జె. నారాయణగౌడ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రసాద్ రావు చేతుల మీదుగా గెలుపు డిక్లరేషన్ ను అందుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీటీసీగా ఘన విజయం సాధించిన జె. నారాయణ గౌడ మాట్లాడుతూ తన గెలుపునకు తన వంతు బాధ్యతగా పాటుపడిన రాష్ట్ర కుంచిటి వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ ఎన్. లక్ష్మీనారాయణ,కూటమి టిడిపి, జనసేన, బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు యావన్మశీది ఓటర్ దేవుళ్ళకు పేరు పేరున ఎంపీటీసీ జె. నారాయణగౌడ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.



ఎంపీటీసీగా బూడిద నాగలక్ష్మి విజయం

చెన్నేకొత్తపల్లి ,నవంబర్ 7 మనంన్యూస్: శనివారం వెలుబడిన ఎంపీటీసీ ఎన్నికల ఫలితాలలో మండలంలోని ముష్టికోవెల ఎంపీటీసీగా తెలుగుదేశం పార్టీకి చెందిన బీసీ మహిళ బూడిద నాగలక్ష్మి 36 ఓట్ల మెజారిటీతో విజయంసాధించారు. ఎన్నికల అధికారి చేత డిక్లరేషన్ ను అందుకున్నారు. ఈ సందర్భంగా నాగలక్ష్మి మాట్లాడుతూ నన్ను నమ్మి గెలిపించిన ముష్టికోవెల ప్రజలకు,టిడిపి నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



బత్తలపల్లిలో పసుపు జెండా రెపరెపలా

జడ్పిటిసిగా జక్కంపూటి స్వరూపరాణి భారీ మెజారిటీతో గెలుపు

బత్తలపల్లి, నవంబర్ 7 మనంన్యూస్: జడ్పిటిసి ఎన్నికల ఫలితాలతో బత్తలపల్లి పసుపు జెండా రెపరెపలాడింది. ఇప్పటికే బత్తలపల్లి మండలంలో 11 ఎంపీటీసీ స్థానాలు ఉండగా నాలుగు స్థానాలు ఏకగ్రీవం కాగా ఏడు స్థానాల్లో పోటీ నిర్వహించగా ఐదు స్థానాల్లోతెదేపా బలపరిచిన అభ్యర్థులు ఘనవిజయం సాధిం చారు. జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేసిన జక్కంపూటి స్వరూపారాణి 4,137 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించడంతోపార్టీశ్రేణుల్లో మరింత ఉత్సాహాన్ని నింపింది. దీంతో సంబరాలు అంబరాన్నంటాయి.



చోళసముద్రంలో టీడీపీ ఘన విజయం

- 870 ఓట్ల మెజారిటీతో సి.కె. ప్రభాకర్ రెడ్డి గెలుపు



లేపాక్షి, నవంబర్ 7, మనంన్యూస్: లేపాక్షి మండలం చోళసముద్రం పోలింగ్ ఫలితాల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించింది. టీడీపీ అభ్యర్థి సి.కె. ప్రభాకర్ రెడ్డి తన సమీప ప్రత్యర్థి వైఎస్సార్‌సీపీ అభ్యర్థిపై 870 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించారు.పోలింగ్ ఫలితాల వివరాల ప్రకారం టీడీపీకి 1,817 ఓట్లు రాగా, వైఎస్సార్‌సీపీకి 947 ఓట్లు వచ్చాయి. నోటాకు 26 ఓట్లు నమోదయ్యాయి. మరో 35 ఓట్లు చెల్లనివిగా గుర్తించారు. మొత్తం 2,825 ఓట్లు పోలయ్యాయి.దీంతో 870ఓట్ల ఆధిక్యంతోసి.కె. ప్రభాకర్‌రెడ్డివిజయంసాధించడంతో టీడీపీశ్రేణుల్లోహర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి.

గంగులవాయి పాళ్యం కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి గోవిందప్ప ఘన విజయం



మడకశిర, నవంబర్ 07,మనంన్యూస్: మడకశిర మండలం గంగులవాయిపాళ్యం కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేసినగోవిందప్పఘనవిజయం సాధించారు. మడకశిర పట్టణంలోని ప్రభుత్వ ఒకేషనల్ కళాశాలలోశనివారం జరిగినఓట్లు లెక్కింపులో కూటమి టిడిపి అభ్యర్థి పై దాదాపుగా 350 ఓట్లు మెజారిటీతో ఘన విజయం సాధించి గంగులవాయిపాళ్యం ఎంపీటీసీగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రసాద్ రావు నుండి డిక్లరేషన్ అందుకున్నారు. మాజీ మంత్రి, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ రఘువీరారెడ్డి స్వంత పంచాయతీ గంగులవాయిపాళ్యం ఎంపీటీసీ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడంతో కాంగ్రెస్ శ్రేణులు విజయోత్సవ సంబరాలను అంగరంగా వైభవంగా జరుపుకున్నారు.

కూడేరు జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

చోటుచేసుకుంది. అనంతపురం వైపు ప్రయాణిస్తున్న ఆటోను వెనుక నుంచి వేగంగా వచ్చిన లారీ బలంగా ఢీకొట్టడంతో ఆటోలో ప్రయాణిస్తున్న పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న ప్రయాణికులకు కాళ్లు, చేతులతో పాటు శరీరంలోని పలు భాగాల్లో తీవ్ర గాయాలైనట్లు సమాచారం. ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. 108 అంబులెన్స్ ద్వారా క్షతగాత్రులను అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.క్షతగాత్రుల వివరాలు: 1. బోయ మలోబులు – వెంకట్రాం రెడ్డి కాలనీ, కూడేరు. 2. వడ్డే నాగమ్మ – కూడేరు. 3. మాదిగ రామంజి – కూడేరు. 4. రెడ్డి – ప్యాపిలి గ్రామానికి చెందిన యువకుడు. రెండు కాళ్లకు తీవ్ర గాయాలైనట్లు సమాచారం. 5. నాగమ్మ – ఎస్సీ కాలనీ, కూడేరు. 6. ఆటో డ్రైవర్ శ్రీనివాసులు –ఈడిగ,కూడేరు.కాగా, ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మాదిగ రామంజి మృతిచెందినట్లు సమాచారం వెలువడటంతోఆయన కుటుంబసభ్యులు, బంధువులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.జాతీయ రహదారిపై జరిగిన ఈ ప్రమాదంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. పోలీసులు కేసు నమోదు చేసి ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టారు క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితి, ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది..





సిపిఐ సీనియర్ కామ్రేడ్ గందూడి, శ్రీనివాసులు మృతి



కుందుర్పి, నవంబర్ 7 మనంన్యూస్ : భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) సీనియర్ కామ్రేడ్ గందూడి ,శ్రీనివాసులు (68) శనివారం తెల్లవారుజామున 4 గంటలకు ఆయన స్వగృహంలో తుదిశ్వాస విడిచారు అని కుటుంబ సభ్యులు తెలిపారు.మృతిడికి భార్య కలరు.ఆయన మృతి పట్ల కుందుర్పి సిపిఐ పార్టీ సభ్యులు, ,నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి గురై , సంతాపం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుతున్నట్లు తెలిపారు. ఆయన మృతి సిపిఐ పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. ఆపార్టీ కోసం ఆయన చేసిన సేవలు, కృషి ఎప్పటికీ మరువలేమని నాయకులుచివరి సారిగా స్మరిస్తూ పేర్కొన్నారు.నమ్మిన సిద్దాంతం కోసం ఆదినుండి నేటి దాకా అనేక ఏళ్ళు గా ఏన్ని ఇబ్బందులు పడుతున్న తుది శ్వాస విడిచే దాకా మారేలేదన్నారు . ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి భగవంతుడు మృతిడి కుటుంబమునకు మనోధైర్యంకల్పించాలని కోరారు.స్థానిక సిపిఐ నాయకులు మృతిడి భౌతికకాయానికి అరుణపథకం కప్పి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.కామ్రేడ్ శ్రీనివాసులు అమర్ హై,ఆయన ఆశాయాలను కొనసాగిస్తాం,అంటు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.అళంతరం అయన భౌతికయంను కార్యకర్తలు, బందువులు కలసి అంతిమయాత్రతో వ్యవసాయ క్షేత్రంలో ఖనం చేశారు. ఈ క్రమంలోనే సిపిఐ నాయకులు, కుటుంబ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలందరూ ఆనందోత్సాహాలతో దీపావళి జరుపుకోవాలి

– ఎమ్మెల్యే బాలకృష్ణ



హిందూపురం నవంబర్ 07 (మనంన్యూస్): దీపావళి పండుగను ప్రజలందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ.. చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటామని తెలిపారు.దీపావళి ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖశాంతులు, ఆరోగ్యం, ఐశ్వర్యం నింపాలని ఆకాంక్షించారు. ప్రతి ఇంటా దీపాల వెలుగులు విరజిమ్మాలని, ప్రజల జీవితాల్లో సంతోషం వెల్లివిరియాలని పేర్కొన్నారు.పండుగ సందర్భంగా టపాసులు కాల్చేటప్పుడు చిన్నారులు, పెద్దలు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పర్యావరణానికి హాని కలగకుండా బాధ్యతాయుతంగా పండుగను జరుపుకోవాలని కోరారు.ఈ సందర్భంగా హిందూపురం నియోజకవర్గ ప్రజలకు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు, శ్రేయోభిలాషులకు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

మండలంలో రెపరెపలాడిన టీడీపీ జెండాలి

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో హవాచాటిన టీడీపీ



తనకళ్ళు, నవంబర్ 07 మనంన్యూస్: తనకళ్ళు మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా 14 ఎంపీటీసీ ల శనివారం ఓట్ల లెక్కింపు కార్యక్రమంలో అధికారం తెలుగుదేశం పార్టీ 9 ఎంపీటీసీ స్థానాలను గెలుచుకోగా ప్రతిపక్ష వైసీపీ పార్టీ 5స్థానాలకు పరిమితం అయింది. అత్యధిక మెజార్టీ తనకళ్ళు– 2 రవి నాయక్ 495 ఓట్లు భారీ మెజారిటీతో గెలుపొందగా 2వ స్థానం కోటపల్లి పంచాయితీ కొర్ర మల్లీశ్వరి 448 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.ముక్యంగా మల్కిరెడ్డి పల్లి మూడో స్థానం బచ్చిలి రమాదేవి 376ఓట్ల మెజారిటీ తో గెలుపొందారు. తనకళ్ళు 01తనకళ్ళు 02 తనకళ్ళు 03 ఈతోడు, మల్లీరెడ్డిపల్లి,డి.చెక్కవారిపల్లి,కోర్తికోట, తవలం,బొంతలపల్లి టీడీపీ అభ్యర్థులు గెలుపొందగా ప్రతిపక్ష వైసీపీ పార్టీ చీకటిమనిపల్లి, టి. సదుం, గేమేనాయక్ తండా, కొక్కంటి బాలసముద్రం గెలుపొందారు.ఎంపీపీ స్థానం టీడీపీ కి రావడంతో మండలంలో టీడీపీ శ్రేణులకు కొత్త ఉత్సహంతో గెలుపొందిన గ్రామాల్లో టపాసులు కాల్చి స్వీట్లు తినిపించుకున్నారు.



నంబలపూలకుంట జెడ్పీటీసీ ఎన్నికల్లో వైఎస్ఆర్‌సీపీ ఘన విజయం



నంబలపూలకుంట మనంన్యూస్: నంబల పూలకుంట జెడ్పీటీసీ స్థానానికి జరిగినఎన్నికల్లో వైఎస్ఆర్‌సీపీఅభ్యర్థి ముసల్‌రెడ్డి గారి అనురాధమ్మ అద్భుత ఘనవిజయాన్ని సాధించారు. తీవ్ర ఉత్కంఠ మధ్య జరిగిన ఓట్ల లెక్కింపులో ఆమె సమీప ప్రత్యర్థిపై 2,926 ఓట్ల భారీ మెజారిటీతో విజయం దుందుభి మోగించారు.ఆమె గెలుపు వార్త తెలిసిన వెంటనే వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, మద్దతుదారులు సంబరాల్లోమునిగిపోయారు. కౌంటింగ్ కేంద్రం వద్దకు భారీగా చేరుకున్న తీపి పదార్థాలు పంచిపెడుతూ ఆనందోత్సాహాల మధ్య పండగ వాతావరణాన్ని తలపించారు. అనురాధమ్మ కుటుంబ సభ్యులు మరియు వైఎస్ఆర్‌సీపీ ప్రజాప్రతినిధులు ఆమెకు పూలమాలలు వేసి, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా ముసల్‌రెడ్డి గారి అనురాధమ్మ మాట్లాడుతూ తన గెలుపుకు సహకరించిన స్థానిక ప్రజలకు, రాత్రింబవళ్లు శ్రమించిన పార్టీ నాయకులకు, వైఎస్ఆర్‌సీపీ కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. మండల ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, నంబల పూలకుంట మండల సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా ఆమె హామీ ఇచ్చారు.

ఎంపీటీసీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే ప్రజా పాలనకు నిదర్శనం: మంత్రి సవిత



- కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ప్రజలు మరోసారి పట్టం కట్టారు
- ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి
- విజయం సాధించిన కూటమి అభ్యర్థులకు మంత్రి సవిత అభినందనలు

పెనుకొండ నవంబర్ 7 మనం న్యూస్ : పెనుకొండ నియోజకవర్గ పరిధిలో ఎంపీటీసీ ఎన్నికల్లో విజయం సాధించిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థులందరూ ఎన్నికల రిటర్నింగ్ అధికారుల నుంచి విజయ ధ్రువీకరణ పత్రాలు అందుకున్న అనంతరం పెనుకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంత్రి సవితమ్మని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు కూడా పెద్ద సంఖ్యలో పార్టీ కార్యాలయానికి చేరుకుని తమ ఆనందాన్ని పంచుకున్నారు. విజయం సాధించిన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ మంత్రి సవితమ్మ మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలు మరోసారి మద్దతు తెలిపారని అన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు, గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులే ఈ విజయాలకు ప్రధాన కారణమని పేర్కొన్నారు.ప్రజలు తెలుగు దేశంపార్టీపై, కూటమిప్రభుత్వంపై ఉంచిన నమ్మకానికిఈఎన్నికలఫలితాలు నిదర్శనమని తెలిపారు. నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కష్టపడి పని చేయడం వల్లేఈవిజయాలు సాధ్య మయ్యాయని అభిప్రాయపడ్డారు.ఎన్నికల్లో విజయం సాధించిన ఎంపీటీసీ అభ్యర్థులందరూ ప్రజలు తమపై ఉంచిననమ్మకాన్ని నిలబెట్టుకోవాలని, రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేయాలని సూచించారు. గ్రామాల్లోమౌలికసదుపాయాల కల్పన, రహదారులు, తాగునీరు, పారిశుద్ధ్యం తదితర అభివృద్ధి కార్యక్రమాలకుప్రాధాన్యతనిస్తూ ప్రజలకు అందుబాటులోఉండాలని పిలుపునిచ్చారు.రానున్న రోజుల్లో కూడా ఇదే స్ఫూర్తితో ప్రజల మధ్య ఉంటూ కూటమిప్రభుత్వఅభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకితీసుకెళ్లాలనిమంత్రిసవిత ఆకాంక్షించారు.



మడకశిర ప్రజల చిరకాల స్వప్నం సాకారంనకు చర్యలు

- వచ్చే మార్చి నాటికి రైలు సర్వీసులు ప్రారంభంనకు శ్రీకారం
- కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్న స్పష్టత



మడకశిర, నవంబర్ 07,మనంన్యూస్: మడకశిర నియోజకవర్గం ప్రజల చిరకాల స్వప్నం సాకారంనకు చర్యలు చేపట్టినట్లు కేంద్ర రైల్వే శాఖ సహాయమంత్రి వి. సోమన్న తెలిపారు. కేంద్ర మంత్రితో పాటు,ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి తదితరులు కలసి శనివారం కర్నాటకలోని పావగడ నుండి మడకశిర ప్రాంతంలో జరుగుతున్న రైల్వే లైన్ పనులను వారు పరిశీలించారు. అదేవిదంగా మడకశిరలో జరుగుతున్న రైల్వే స్టేషన్ పనులను వారు పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి సోమన్న మాట్లాడుతూమడకశిర ప్రాంత ప్రజల రవాణా ఇబ్బందులను తొలగించేలా పనులు వేగవంతంగా





జరుగుతున్నాయన్నారు. వచ్చే ఏడాది మార్చి నాటికి మడకశిరలో రైల్వే సేవలు అధికారికంగా అందుబాటులోకి వస్తాయని మంత్రి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మడకశిర నగర పంచాయతీ చైర్మన్ శ్రీమతి జి.శారద స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



గోరంట్లలో టీడీపీ విజయఢంకా.. ఎంపీటీసీ బరిలో పసుపు ప్రభంజనం

- ప్రత్యర్థులకు అందనంత దూరంలో మెజార్టీలు.. ఓట్ల లెక్కింపులో కూటమి అభ్యర్థుల హవా!

- వడిగేపల్లిలో సన్నప్పకు భారీ విజయం.. పాలసముద్రంలో సంధ్యకు 918 ఓట్ల ఆధిక్యం!

- మల్లాపల్లి, గోరంట్లలోనూ టీడీపీ జోరు.. విజయాలతో శ్రేణుల్లో నూతనోత్సాహం!

గోరంట్ల, నవంబర్ 7, మనం న్యూస్: గోరంట్ల మండలంలో ఎంపీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపులో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు ఆధిపత్యం చాటుకున్నారు. మండలంలోని 22 ఎంపీటీసీ స్థానాలకు జరిగిన ఎన్నికల ఫలితాల్లో పలు స్థానాల్లో టీడీపీ అభ్యర్థులు గణనీయమైన మెజార్టీలతో విజయాలు సాధించారు. శనివారం సాయంత్రం 6 గంటల వరకు అందిన ఫలితాల ప్రకారం మలసముద్రం, వడిగేపల్లి, గంగంపల్లి, గౌనివారిపల్లి, పాలసముద్రం, మల్లాపల్లి, గోరంట్ల ఒకటి, రెండు, మూడు ఎంపీటీసీ స్థానాల్లో టీడీపీ అభ్యర్థులు విజయం సాధించారు. మలసముద్రం ఎంపీటీసీ స్థానంలో టీడీపీ అభ్యర్థి రంగయ్య 907 ఓట్లు సాధించి వైసీపీ అభ్యర్థి నాగరాజుపై 184 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. వడిగేపల్లిలో టీడీపీ అభ్యర్థి సన్నప్ప 1,081 ఓట్లు సాధించి వైసీపీ అభ్యర్థి నాగరాజుపై 470 ఓట్ల భారీ మెజార్టీతో విజయాన్ని అందుకున్నారు. గంగంపల్లి ఎంపీటీసీ స్థానంలో టీడీపీ అభ్యర్థి భగవతి జితేంద్ర నాయక్ 1,099 ఓట్లు సాధించి వైసీపీ అభ్యర్థి లీలాబాయిపై 149 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. గౌనివారిపల్లిలో టీడీపీ అభ్యర్థి జంగం విజయలక్ష్మి 1,157 ఓట్లు సాధించి వైసీపీ అభ్యర్థి అశ్వినిపై 474 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. పాలసముద్రంలో టీడీపీ అభ్యర్థి సంధ్య 1,595 ఓట్లు సాధించి వైసీపీ అభ్యర్థి మునీశ్వరమ్మపై 918 ఓట్ల భారీ ఆధిక్యంతో గెలుపొందారు. గోరంట్ల రెండో ఎంపీటీసీ స్థానంలో టీడీపీ అభ్యర్థి దేవాంగం శ్రీనివాసులు 1,342 ఓట్లు సాధించి వైసీపీ అభ్యర్థి జొన్న ఆంజనేయులుపై 727 ఓట్ల మెజార్టీతో ఘనవిజయం సాధించారు. మల్లాపల్లిలో టీడీపీ అభ్యర్థి డి.భారతి 1,417 ఓట్లు సాధించి వైసీపీ అభ్యర్థి కంసాల లక్ష్మీదేవమ్మపై 930 ఓట్ల భారీ మెజార్టీతో విజయం సాధించారు. గోరంట్ల మొదటి ఎంపీటీసీ స్థానంలో టీడీపీ అభ్యర్థి కక్కల రఘునాథరెడ్డి 1,044 ఓట్లు సాధించి వైసీపీ అభ్యర్థి కురుబ సత్యనారాయణపై 461 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. గోరంట్ల మూడో ఎంపీటీసీ స్థానంలో టీడీపీ అభ్యర్థి అలివేలమ్మ 1,513 ఓట్లు సాధించి వైసీపీ అభ్యర్థి పట్టాన్ నూరితమ్మపై 543 ఓట్ల మెజార్టీతో విజయాన్ని కైవసం చేసుకున్నారు. మండలంలోని మిగిలిన ఎంపీటీసీ స్థానాలు, జెడ్పీటీసీ స్థానానికి సంబంధించిన పూర్తి ఫలితాలు వెలువడాల్సి ఉంది.







తనకళ్ళు ఎంపీపీ రేసులో కొర్తికోట మస్తాన్ వలి

- పార్టీ విధేయుడికి పట్టం కడతారని ఆశ

తనకళ్ళు,నవంబర్07మనంన్యూస్: తనకళ్ళు మండలంలోని కొర్తికోట గ్రామానికి చెందిన సీనియర్ లీడర్ ఎస్ కే మస్తాన్ వలి కూతురు టీడీపీ ఎంపీటీసీ గా సుమీయాబేగం 205ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు. అయిన అభిమానులు మాట్లాడుతూ పార్టీకి కొన్ని ఏళ్లుగా తనకంటూ ప్రజల్లో గుర్తింపు తెచ్చుకున్న మస్తాన్ బాయ్ బలుగు బలహీన వర్గాల కోసం తన సొంత డబ్బుతో మండలంలో అనేక మందికి ఆదుకోవడం జరిగింది అని, పార్టీకి ఎంతో సేవ చేసానని కోర్తికోట గ్రామ పంచాయతీకి సొంత డబ్బులతో అనేక మౌలిక సదుపాయాలు కల్పించారాని. పార్టీ కష్టకాలంలో మండలంలో ఒంటిచేత్తో ప్రయాసాలు పడి పైకి లేపారని ఈ సందర్భంగా తన అభిమానులు ఈసారి మస్తాన్ బాయ్ సేవలు గుర్తించి ఎంపీపీ గా అయిన కూతురికి అవకాశం కల్పించాలని బహిరంగగా మండలంలో టీడీపీ శ్రేణులు అభిప్రాయ పడుతున్నట్లు సమాచారం.

గుత్తిలో టపాసుల విక్రయ దుకాణాలు ప్రారంభం



గుత్తి, నవంబర్ 07(మనం న్యూస్): దీపావళి పండుగను పురస్కరించుకుని గుత్తి పట్టణంలోని ఎమ్మెస్ జూనియర్ కళాశాల ఆవరణలో శనివారం టపాసుల విక్రయ దుకాణాలు ప్రారంభమయ్యాయి. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా మొత్తం 10 టపాసుల విక్రయ దుకాణాలను ఏర్పాటు చేశారు. ఈ దుకాణాల్లో వివిధ రకాల టపాసులను విక్రయించేందుకు సిద్ధంగా ఉంచారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ దీపావళి పండుగ సందర్భంగా టపాసులు కాల్చేటప్పుడు ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ముఖ్యంగా చిన్నపిల్లలు టపాసులు కాల్చే సమయంలో పెద్దలు తప్పనిసరిగా దగ్గరుండి పర్యవేక్షించాలని తెలిపారు. టెరికాటన్ దుస్తులకు బదులుగా కాటన్ వస్త్రాలు ధరించాలని, కాళ్లకు తప్పనిసరిగా చెప్పులు వేసుకోవాలని సూచించారు. చేతుల్లో టపాసులు ఉంచుకుని కాల్చరాదని, బహిరంగ ప్రదేశాల్లోనే జాగ్రత్తగా టపాసులు కాల్చాలని పేర్కొన్నారు.

గోరంట్ల పరిషత్‌లో కూటమి అభ్యర్థుల విజయదుందుభి

-మల్లాపల్లిలో భారతి భారీ విజయం.. 970 ఓట్ల మెజార్టీతో సైకిల్ జోరు

----గౌనివారిపల్లిలో విజయలక్ష్మికి 474 ఓట్ల ఆధిక్యం.. గోరంట్ల 3వ ఎంపీటీసీగా అలివేలమ్మ గెలుపు



గోరంట్ల, నవంబర్ 7, మనం న్యూస్: మండలంలో జరిగిన ఎంపీటీసీ ఎన్నికల ఫలితాల్లో కూటమి అభ్యర్థులు విజయపతాకం ఎగురవేశారు. మల్లాపల్లి, గౌనివారిపల్లి గ్రామాలతో పాటు గోరంట్ల పట్టణంలోని 3వ ఎంపీటీసీ స్థానంలోనూ కూటమి అభ్యర్థులు ఘన విజయాలు సాధించి తమ పట్టును చాటుకున్నారు. భారీ ఓట్ల ఆధిక్యంతో ప్రత్యర్థులను వెనక్కి నెట్టి పరిషత్ స్థానాలను కైవసం చేసుకున్నారు.



మల్లాపల్లిలో భారతి హవా.. 970 ఓట్లతో విజయకేతనం

మల్లాపల్లి ఎంపీటీసీ స్థానానికి కూటమి అభ్యర్థిగా పోటీ చేసిన దేవరపల్లి భారతి వెంకటరెడ్డి తన సమీప ప్రత్యర్థి వైఎస్సార్సీపీ అభ్యర్థి కంసాల లక్ష్మీదేవమ్మపై 970 ఓట్ల భారీ మెజార్టీతో ఘన విజయం సాధించారు. భారతి గెలుపు కోసం స్థానిక టీడీపీ నాయకులు మహమ్మద్, గంగిరెడ్డి, రామాంజినేయులురెడ్డి, వెంకటరెడ్డి, ఫిరోజ్, అమ్మిబాయి తదితరులు విస్తృతంగా కృషి చేశారు. విజయం అనంతరం భారతి మాట్లాడుతూ తనకు ఎంపీటీసీ అభ్యర్థిగా అవకాశం కల్పించిన రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనను అఖండ మెజార్టీతో గెలిపించిన మల్లాపల్లి పంచాయతీ ప్రజలకు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు. గోరంట్ల పట్టణంలోని మూడో ఎంపీటీసీ స్థానంలో కూటమి అభ్యర్థి అలివేలమ్మ విజయఢంకా మోగించారు. వైఎస్సార్సీపీ ప్రత్యర్థి అభ్యర్థిపై 543 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఈ గెలుపుతో కూటమి శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. తనకు పోటీ చేసే అవకాశం కల్పించిన మంత్రి సవితమ్మకు అలివేలమ్మ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన విజయానికి సహకరించిన మూడో ఎంపీటీసీ పరిధిలోని ఓటర్లకు, కూటమి నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

గౌనివారిపల్లిలో విజయలక్ష్మి విజయకేతనం.. 474 ఓట్ల ఆధిక్యం

గౌనివారిపల్లి ఎంపీటీసీ స్థానంలో టీడీపీ కూటమి బలపరిచిన అభ్యర్థి విజయలక్ష్మి తిరుపాల్ ఘన విజయం సాధించారు. వైఎస్సార్సీపీ అభ్యర్థి అశ్వినిపై 474 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. విజయలక్ష్మి గెలుపు కోసం సింగిల్ విండో అధ్యక్షుడు శ్రీనప్పల్లి రవి మోహన్, నాగభూషణం, రోహిత్, కమ్మలవాండ్లపల్లి శ్రీనివాసులు తదితరులు కృషి చేశారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ తనకు అవకాశం కల్పించిన మంత్రి సవితమ్మకు, తనను ఆదరించి గెలిపించిన గౌనివారిపల్లి ప్రజలకు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

స్థానిక ఎన్నికల్లో ఘన విజయం.. జోరుగా సంబరాలు

నంబులపూలకుంట నవంబర్ 7 మనం న్యూస్: స్థానిక ఎన్నికలకు సంబంధించి ఈరోజు వెలువడిన ఫలితాలు ఆ ప్రాంతంలో రాజకీయ వాతావరణాన్ని ఒక్కసారిగా వేడెక్కించాయి. ఎన్నికల ఫలితాల్లో తమ అభ్యర్థులు విజయం సాధించడంతో పార్టీ శ్రేణులు, నాయకులు ఆనందంలో మునిగిపోయారు., ప్రధాన వీధుల్లో బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచుకుంటూ భారీ ఎత్తున సంబరాలు జరుపుకున్నారు.

ఎన్నికల ఫలితాల సరళి:శనివారం వెలువడిన ఫలితాల ప్రకారం, నంబులపూలకుంట పరిధిలోని వివిధ స్థానాల్లో ప్రధాన పార్టీల అభ్యర్థుల విజయం సాధించారు.

బలిజపల్లి: రవీంద్ర నాయక్ మూడే (టీడీపీ) గెలుపొందారు.
ఎన్.పి.కుంట – 2: నల్లబల్లి అశోక్ (జనసేన) విజయం సాధించారు.
పి.కొత్తపల్లి: గడికట్ల తులసి (టీడీపీ) గెలుపు దక్కించుకున్నారు.
వెలిచెలముల: దేరంగుల నారాయణమ్మ (టీడీపీ) విజయం సాధించారు.
ధనియాంచెరువు: రంగంరెడ్డి భగవద్గీత (వైసీపీ) విజయం సాధించారు.
మర్రికొమ్మదిన్నె: వి. వనజ (వైసీపీ) గెలుపొందారు.
ఎన్.పి.కుంట – 1: షేక్ సైదాభాను (టీడీపీ) విజయం సాధించారు.
ఎదురుదొన: కమలమ్మ (టీడీపీ) గెలుపొందారు.
తూర్పు నడింపల్లి: దుద్దుకుంట వెంకటరెడ్డి (వైసీపీ) విజయం సాధించారు.

హోరాహోరీ పోరు – జోరుగా అభినందనలు:

వివిధ స్థానాల్లో గెలుపొందిన అభ్యర్థులకు స్థానిక నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. ప్రజలు తమ పార్టీపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని, గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తామని విజేతలు ఈ సందర్భంగా తెలిపారు.

బేవినహళ్లి పంచాయతీ ఎంపీటీసీ అభ్యర్థి అంజినరెడ్డి విజయం.

హిందూపురం (మనం న్యూస్) నవంబర్ 07.



హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆశీస్సులతో శనివారం హిందూపురం పాలిటెక్నిక్ కళాశాలలో ఓట్ల లెక్కింపులో బేవినహళ్లి పంచాయతీ ఎంపీటీసీ అభ్యర్థి అంజినరెడ్డి విజయం సాధించారు. ఈయనను ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శులు డాక్టర్ సురేందర్ , శ్రీనివాసరావు , వీరయ్య , బాలాజీ సహకారంతో

మండల నాయకులు మరియు స్థానిక పంచాయతీ నాయకుల సహాయ సహకారంతో బేవినహళ్లి పంచాయతీ ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ గెలుపునకు సహకరించిన పార్టీ కార్యకర్తలకు నాయకులకు అందరకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఎంపిటిసి అంజినరెడ్డిని ప్రతి ఒక్కరూ అభినందించారు.

బూదిలిలో నాగజ్యోతి వెలుగులు.. గోరంట్లలో శంకర విజయభేరి!

-54 ఓట్ల స్వల్ప ఆధిక్యంతో బూదిలిలో నాగజ్యోతి గెలుపు

-239 ఓట్ల మెజార్టీతో గోరంట్ల టౌన్-4లో మేదర శంకర విజయం

గోరంట్ల నవంబర్ 7 మనం న్యూస్ : గోరంట్ల మండలంలో వెలువడిన ఎంపీటీసీ ఎన్నికల ఫలితాల్లో బూదిలి, గోరంట్ల టౌన్-4 స్థానాల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు విజయాన్ని అందుకున్నారు. బూదిలి ఎంపీటీసీ స్థానంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి జె. నాగజ్యోతి తన సమీప టీడీపీ ప్రత్యర్థిపై 54 ఓట్ల స్వల్ప ఆధిక్యంతో విజయం సాధించారు. మొత్తం 2,899 ఓట్లు పోలవగా నాగజ్యోతికి 1,405 ఓట్లు, టీడీపీ అభ్యర్థికి 1,351 ఓట్లు లభించాయి. చెల్లని ఓట్లు 112, నోటాకు 35 ఓట్లు నమోదయ్యాయి. చివరి వరకు ఉత్కంఠగా సాగిన పోరులో నాగజ్యోతి విజయం సాధించారు. అదేవిధంగా గోరంట్ల పట్టణంలోని 4వ ఎంపీటీసీ స్థానంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి మేదర శంకర తన సమీప బీజేపీ ప్రత్యర్థి బొట్టు శ్రీనివాసులుపై 311ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. రెండు స్థానాల్లోనూ వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు విజయం సాధించడంతో ఆ పార్టీ శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి.





నంబులపూలకుంటలో కూటమి జోరు..

- ఘన విజయం సాధించిన తెలుగుదేశం అభ్యర్థి షేక్ సైదాబాను!

నంబులపూలకుంట, నవంబర్ 7 మనం న్యూస్: స్థానిక ఎన్నికల ఫలితాలలో నంబులపూలకుంట మండలం-2 పరిధిలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి షేక్ సైదాబాను విజయం సాధించారు. ప్రజల ఆశీస్సులతో ప్రజాస్వామ్య విజయ కేతనం ఎగరేసిన ఆమె, తన సమీప ప్రత్యర్థిపై గెలుపొంది స్థానిక ప్రజల మన్ననలు పొందారు. ఈ సందర్భంగా ఎన్నికల విజయం అనంతరం షేక్ సైదాబాను మీడియాతో మాట్లాడుతూ... ఈ గెలుపు కేవలం నా ఒక్కరిది కాదని, నంబుల పూలకుంట మండల ప్రజలందరిదీ మరియు కూటమి నాయకుల



సమష్టి కృషికీ దక్కిన తార్కాణమని హర్షం వ్యక్తం చేశారు. తమపై నమ్మకంతో గెలిపించిన ప్రతి ఒక్క ఓటరు దేవుడికి కృతజ్ఞతలు తెలిపారు.

మండల సర్వముఖ అభివృద్ధియే ధ్యేయం:

"ప్రజలు మాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, కూటమి నాయకులందరం కలిసికట్టుగా మండల సర్వముఖ అభివృద్ధికి నిరంతరం పాటుపడతాం. అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందేలా చూస్తూ, మండలం అన్ని రంగాల్లోనూ ముందుకు తీసుకెళ్తామని" ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈ ఘన విజయం పట్ల కూటమి శ్రేణులు, పార్టీ నాయకులు మరియు స్థానిక కార్యకర్తలు బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచుకుంటూ సంబరాలు జరుపుకున్నారు.

గోరంట్లలో కూటమి అభ్యర్థుల విజయపరంపర.. పలు స్థానాల్లో టీడీపీ జయకేతనం

- పులేరు--వెంకటరమణపల్లిలో జీనం నరేష్ విజయం.. కమ్మవారిపల్లిలో లక్ష్మీదేవికి అధిక్యం

- రెడ్డిచెరువుపల్లిలో 171 ఓట్ల మెజార్టీ.. కొండాపురంలోనూ టీడీపీ అభ్యర్థి కవిత గెలుపు

గోరంట్ల, నవంబర్ 7, మనం న్యూస్:



గోరంట్ల మండలంలో జరిగిన ఎంపీటీసీ ఎన్నికల ఫలితాల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు పలు స్థానాల్లో విజయకేతనం ఎగురవేశారు. పులేరు--వెంకటరమణపల్లి ఎంపీటీసీ స్థానంలో టీడీపీ అభ్యర్థి జీనం నరేష్ విజయం సాధించి తన ఆధిక్యాన్ని చాటుకున్నారు. కమ్మవారిపల్లి ఎంపీటీసీ స్థానంలోనూ టీడీపీ అభ్యర్థి వి. లక్ష్మీదేవి 750 ఓట్లు సాధించి విజయం దిశగా నిలిచారు. వైసీపీ అభ్యర్థి గౌరమ్మకు 536 ఓట్లు, జనసేన అభ్యర్థి పి. లక్ష్మికి 301 ఓట్లు లభించాయి.

ఇక రెడ్డిచెరువుపల్లి ఎంపీటీసీ స్థానంలో టీడీపీ అభ్యర్థి నినుమామిడి, వైసీపీ అభ్యర్థి వడ్డే ఆనందపై 171 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు. కొండాపురం ఎంపీటీసీ స్థానంలో టీడీపీ అభ్యర్థి కవిత విజయం సాధించారు. అదేవిధంగా గోరంట్ల 5వ ఎంపీటీసీ జిలాన్ టీడీపీ 126 విజయం సాధించారు. ఇలా మండలంలోని పలు స్థానాల్లో టీడీపీ అభ్యర్థులు విజయాలు నమోదు చేయడంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది.

శ్రీ సత్యసాయి జిల్లాలో టీడీపీ హవా.. 102 స్థానాల్లో 73 కైవసం

- సాయంత్రం 4.45 గంటల సమయానికి వెలువడిన ఫలితాల్లో కూటమి ఆధిక్యం..

- ధర్మవరం డివిజన్‌లో 43 స్థానాలకు 34 టీడీపీ ఖాతాలోకి..

- రామగిరిలో మొత్తం 10 స్థానాలూ టీడీపీ క్లీన్‌స్వీప్..

పుట్టపర్తి, నవంబర్ 7 మనం న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లాలో ఎంపీటీసీ ఎన్నికల ఫలితాల్లో తెలుగుదేశం పార్టీ అధిక్యాన్ని చాటుకుంటోంది. ఓట్ల లెక్కింపు కొనసాగుతున్న నేపథ్యంలో శనివారం సాయంత్రం 4.45 గంటల సమయానికి అందిన సమాచారం మేరకు జిల్లాలో మొత్తం 397 ఎంపీటీసీ స్థానాలకు గాను 102 స్థానాల ఫలితాలు వెలువడ్డాయి.

ఇందులో టీడీపీ 73 స్థానాలను కైవసం చేసుకోగా, వైఎస్సార్‌సీపీ 20, జనసేన 5, బీజేపీ 4 స్థానాల్లో విజయం సాధించాయి .డివిజన్ల వారీగా పరిశీలిస్తే మడకశిరలో మొత్తం 69 స్థానాలకు గాను ఒక స్థానం ఫలితం వెలువడగా టీడీపీ విజయం సాధించింది. పెనుకొండ డివిజన్‌లో 119 స్థానాలకు గాను 23 ఫలితాలు ప్రకటించగా టీడీపీ 15, వైఎస్సార్‌సీపీ 4, జనసేన 3, బీజేపీ ఒక స్థానంలో గెలుపొందాయి. పుట్టపర్తి డివిజన్‌లో 64 స్థానాలకు గాను 17 ఫలితాలు వెలువడగా టీడీపీ 9, వైఎస్సార్‌సీపీ 7, జనసేన ఒక స్థానాన్ని దక్కించుకున్నాయి.ధర్మవరం డివిజన్‌లో 84 స్థానాలకు గాను 43 ఫలితాలు ప్రకటించగా టీడీపీ 34 స్థానాల్లో విజయకేతనం ఎగురవేసింది. వైఎస్సార్‌సీపీ 6, బీజేపీ 3 స్థానాల్లో గెలుపొందాయి. కదిరి డివిజన్‌లో 61 స్థానాలకు గాను 18 ఫలితాలు వెలువడగా టీడీపీ 14, వైఎస్సార్‌సీపీ 3, జనసేన ఒక స్థానాన్ని కైవసం చేసుకున్నాయి. ముఖ్యంగా రామగిరి మండలంలో ప్రకటించిన మొత్తం 10 ఎంపీటీసీ స్థానాల్లోనూ టీడీపీ అభ్యర్థులు విజయం సాధించడం విశేషం. అయితే ఇవన్నీ సాయంత్రం 4.45 గంటల సమయానికి అందిన ఫలితాల వివరాలు మాత్రమే. మిగిలిన స్థానాలకు ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన కొనసాగుతున్న నేపథ్యంలో తుది ఫలితాల్లో పార్టీల బలాబలాలు మరింత స్పష్టమయ్యే అవకాశం ఉంది.

పరిషత్ ఎన్నికల్లో కూటమిదే పైచేయి....

-టిడిపి నాలుగు గైదు ఎంపీ స్థానాలు గెలుపు.

- మిగిలిన స్థానాలులో టిడిపి దే హవా నడుస్తోంది.

-ఒక సీటుకే పరిమితమైన వైసీపీ.

- కొనసాగుతున్న ఓటు లెక్కింపు ఫలితాలు.

-విజయ సంబరాలు జరుపుకున్న కార్యకర్తలు











కుందుర్పి నవంబర్ 7 మనం న్యూస్ : స్థానిక మండల పరిషత్ ఎన్నికలలో వైసిపి అభ్యర్థుల పైన టిడిపి కూటమి ఎంపీటీసీ అభ్యర్థులు అధిక స్థానాల్లో గెలుపొంది పైచేయగా నిలిచారు. శనివారం కళ్యాణదుర్గం పట్టణంలో కరణం చిక్కప్ప ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికల బ్యాలెట్ బాక్స్ ఎన్నికల రిటర్నింగ్ అధికారుల ఆధ్వర్యంలో ఫలితాలను వెల్లడించారు. మండలంలో 13 గ్రామ పంచాయతీలలో 15 ఎంపీటీసీ స్థానాలు కలవు. ప్రస్తుతం టిడిపి అభ్యర్థులు నాలుగు స్థానాలను కైవసం చేసుకోగా. వైసిపి అభ్యర్థి ఒక స్థానంతో విజయకేతనం ఎగురవేశారు. మిగిలిన ఎంపిటిసి స్థానాల అభ్యర్థులే గెలుపు దిశలో హవా నడుస్తోంది అని సమాచారం తెలిసింది. మండల జెడ్ పిటిసి అభ్యర్థిగా లెక్కింపు ప్రక్రియ ఇంకా కొనసాగుతుందని సమాచారం తెలుస్తుంది. ఇప్పటికే టిడిపి ఎంపిటిసి అభ్యర్థిలును 14మంది గెలుపు పొందారు పలితాలు ఇంక ప్రకటించ లేదని సమాచారం తెలుస్తుంది. అయితే అపిలేపల్లి వైసిపి ఎంపీటీసీ అభ్యర్థి లక్ష్మీపై టిడిపి ఎంపీటీసీ అభ్యర్థి బోయ అంజనమ్మ 30 ఓట్ల తేడాతో గెలుపొందారు. బెస్తరపల్లిలో జే మంజుల రాఘవేంద్ర టిడిపి ఎంపీటీసీ అభ్యర్థి 333 ఓట్లతో గెలిచారు. అదేవిధంగా కుందుర్పిలో టిడిపి కూటమి అభ్యర్థులు భాగంగా. కుందుర్పి వన్ బిజెపి అభ్యర్థి ఎస్ వెంకటేశ్వర్లు 263 ఓట్లతోను కుందుర్పి రెండో సెగ్మెంట్ టిడిపి ఎంపిటిసి ఇల్లు 63 ఓట్లు ఆధిక్యంతో గెలుపొందారు. బసాపురం





వైసిపి ఎంపీటీసీ అభ్యర్థి, 115 ఓట్లతో విజయదుందని మ్రోగించి వైసిపి ఖాతా తెరిచారు. వైసిపి ఒకే సంఖ్య కే పరిమితమైంది. గెలుపొందిన టిడిపి ఎంపీటీసీ అభ్యర్థులకు రిటర్నింగ్ అధికారులు డిక్లరేషన్ విజయం సాధించిన పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారులు పంపిణీ చేశారు. మండల కేంద్రమైన కుందుర్పిలో టిడిపి బిజెపి ఎంపీటీసీ అభ్యర్థులు గెలుపును హర్షిస్తూ పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చారు కార్యకర్తలు . స్థానిక ఎన్నికల్లో గెలుపొందిన టిడిపి ఎంపీటీసీ అభ్యర్థులకు ప్రజలు, కార్యకర్తలు , నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ ఎన్నికలలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఓబులదేవరచెరువు మండల ఎంపీటీసీ ఎన్నికల తుది ఫలితాలు

ఓబుల దేవర చెరువు నవంబర్ 7 మనం న్యూస్: ఓబుల దేవర చెరువు మండలం లోని ఎంపీటీసీ జెడ్పిటిసి ఫలితాలు వెల్లడయ్యాయి. నవంబర్ 5న పోలింగ్ జరగ్గా, శనివారం (నవంబర్ 7, 2026) ఓట్ల లెక్కింపు పూర్తి చేసి ఫలితాలను ప్రకటించారు. ఈ మండలంలో మొత్తం 14 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి.

తాజా ఫలితాల వివరాలు క్రింది విధంగా ఉన్నాయి:

లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ (గెలుపు): 7 స్థానాలు

లి తెలుగుదేశం పార్టీ (ఓటమి): 7 స్థానాల్లో విజయం సాధించారు

పంచాయతీల వారీగా తెలుగుదేశం పార్టీ విజయం సాధించిన పంచాయితీలు ఓ డి సి వన్, ఒడిసి టు, తిప్పేపల్లి , ఇసుగులూరు, తంగేడు కుంట, టి కుంటపల్లి, మిట్టపల్లి వైయస్సార్సీపి విజయం సాధించిన పంచాయతీలు అల్లాపల్లి, కొండకమర్లవన్, కొండకమర్లటు, దగురువారిపల్లి, చింతమాను పల్లి, వెంకటాపురం, సున్నంపల్లి. పంచాయతీలలో విజయం సాధించారు అలాగే జడ్పిటిసి స్థానాన్ని తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకుంది.

నల్లచెరువులో తెదేపా ప్రభంజనం.. తొమ్మిదికి తొమ్మిది స్థానాలు కైవసం

– జడ్పీటీసీగా పరిటాల శ్రీరామ్ ఘన విజయం..

నల్లచెరువు నవంబర్ 07 మనం న్యూస్: శ్రీసత్యసాయి జిల్లా నల్లచెరువు మండలంలో తెలుగుదేశం పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో తన ఆధిపత్యాన్ని చాటుకుంది. జడ్పీటీసీతో పాటు మండలంలోని తొమ్మిది ఎంపీటీసీ స్థానాలను కైవసం చేసుకుని క్లీన్ స్వీప్ సాధించింది. ఈ నెల 5న జరిగిన పోలింగ్ అనంతరం శనివారం నిర్వహించిన ఓట్ల లెక్కింపులో తెదేపా అభ్యర్థులు విజయభేరి మోగించారు. జడ్పీటీసీ అభ్యర్థి పరిటాల శ్రీరామ్ అధిక మెజారిటీతో ఘన విజయం సాధించడం రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది.

జడ్పీటీసీగా పరిటాల శ్రీరామ్ ఘన విజయం

నల్లచెరువు జడ్పీటీసీ ఎన్నికపై జిల్లా స్థాయిలో ఆసక్తి నెలకొంది. తెదేపా తరఫున బరిలో నిలిచిన పరిటాల శ్రీరామ్ ప్రారంభం నుంచే ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించారు. గ్రామాలవారీగా పర్యటిస్తూ ప్రజల మద్దతు కూడగట్టారు. ఎన్నికల ఫలితాల్లో అధిక మెజారిటీ లభించింది.ఈ విజయంతో నల్లచెరువు మండల రాజకీయాల్లో పరిటాల శ్రీరామ్ తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు.

తొమ్మిదికి తొమ్మిది ఎంపీటీసీ స్థానాలు తెదేపా ఖాతాలోనే..

మండలంలోని మొత్తం తొమ్మిది ఎంపీటీసీ స్థానాల్లోనూ తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు. నల్లచెరువు నుంచి ఓరువాయి వరకు అన్ని స్థానాల్లోనూ తెదేపా అభ్యర్థులు ఆధిక్యం ప్రదర్శించారు. ప్రత్యర్థి పార్టీలకు ఒక్క స్థానం కూడా దక్కకపోవడం ఈ ఎన్నికల ఫలితాల్లో ప్రధాన అంశంగా నిలిచింది.



విజయం సాధించిన ఎంపీటీసీ అభ్యర్థులు, మెజారిటీ వివరాలు:

నల్లచెరువు–1మొండెం అనురాధ 332
నల్లచెరువు–2 కుటాగుల ఉత్తప్ప 554
తలమర్లవాండ్లపల్లి ఆంజనేయులు 820
పి. కొత్తపల్లి పేగు అరుణ 725
ఊబిచర్ల బసిరెడ్డి అనిత 219
తవళంమర్రి వై. కరుణ కుమారి 305
ఓరువాయి రాయల్ల శ్రావణి 664
అలుగుండు సూదుల శివన్న 409
కే. పూలకుంట ఎం. లక్ష్మీనరసమ్మ 213

మారిన మండల రాజకీయ సమీకరణలు..

గతంలో నల్లచెరువు మండలంలో కొంత రాజకీయంగా బలహీనంగా కనిపించిన తెలుగుదేశం పార్టీకి ఈ ఎన్నికల ఫలితాలు కొత్త ఊపునిచ్చాయి. ముఖ్యంగా పరిటాల శ్రీరామ్ రంగంలోకి దిగిన తర్వాత మండలంలో పార్టీ రాజకీయ సమీకరణాలు మారాయనే చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది. జడ్పీటీసీతో పాటు అన్ని ఎంపీటీసీ స్థానాల్లోనూ విజయం సాధించడం ప్రత్యర్థి పార్టీలకు రాజకీయంగా కీలక సందేశంగా మారింది. స్థానిక నాయకులు, కార్యకర్తల సమష్టి కృషి, ఎన్నికల ప్రచారంలో పార్టీ శ్రేణుల భాగస్వామ్యం ఈ ఫలితాల్లో ప్రతిబింబించిందని తెదేపా వర్గాలు పేర్కొంటున్నాయి.

కార్యకర్తల్లో సంబరాలు

మండలంలో పార్టీ సాధించిన విజయంతో తెదేపా శ్రేణుల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. పలు ప్రాంతాల్లో కార్యకర్తలు బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకుని సంబరాలు నిర్వహించారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల్లో విజయం సాధించిన అభ్యర్థులకు నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు. నల్లచెరువు మండలంలో నమోదైన ఈ ఎన్నికల ఫలితాలు రానున్న రోజుల్లో జిల్లా రాజకీయాల్లో ఎలాంటి పరిణామాలకు దారితీస్తాయన్నది ఆసక్తికరంగా మారింది.

ఎంపీటీసీ జడ్పీటిసి ఎన్నికలలో సైకిల్ స్పీడ్ కి.. ఆగిన ఫ్యాన్ గాలి

– కళ్యాణదుర్గం నియోజకవర్గ వ్యాప్తంగా సైకిల్ సునామి దాటికి తట్టుకొని... ఫ్యాన్
– కళ్యాణదుర్గం మండలం 13 ఎంపీటీసీ స్థానాలు టిడిపి కైవసం
–మున్సిపల్ ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికలలో టిడిపి ఘనవిజయం
– ఎమ్మెల్యే సురేంద్రబాబును సన్మానించిన ఎంపీటీసీ జడ్పిటిసి అభ్యర్థులు
– విజయోత్సవ సంబరాలలో తెలుగు తమ్ముళ్లు

కళ్యాణదుర్గం 07 నవంబర్ మనం న్యూస్ స్థానిక సంస్థ ఎన్నికల ఎంపీటీసీ జడ్పిటిసి ఫలితాలు శనివారం ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యాయి డివిజన్ వ్యాప్తంగా 12 మండలలు అధికార ప్రతిపక్ష పార్టీలు ఇతర పార్టీలు అభ్యర్థుల ఏజెంట్ల సమక్షంలో ఓటు లెక్కింపు ప్రక్రియను ప్రారంభించారు. ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అఖండ విజయాన్ని పొందింది. సైకిల్ స్పీడ్ కు ప్రతిపక్ష వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఓటమి పాలయ్యారు. వందలు మెజార్టీతో కూటమి టిడిపి అభ్యర్థులు గెలుపొందారు. కళ్యాణదుర్గం మండలం 13 ఎంపీటీసీ స్థానాలకు మొత్తం కైవసం చేసుకుంది. కుందుర్పి కంబదూర్ బ్రహ్మసముద్రం శేట్టూరు వైసిపి అభ్యర్థులు కాస్త గట్టి పోటీనే ఇచ్చారు. అయినప్పటికీ టిడిపి అత్యధిక సీట్లు సాధించింది. గెలిచిన అభ్యర్థులకు ఎలక్షన్ స్పెషలాఫీసర్ చేతుల మీదగా డిక్లరేషన్ ఫారం అందుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ను కలవడానికి ప్రజావేదిక వద్దకు వెళ్లి విజయోత్సవ ఆనందాన్ని పంచుకొని గజమాలతో ఎమ్మెల్యేని సన్మానించారు. అనంతరం గెలిచిన అభ్యర్థులను ఎమ్మెల్యే సన్మానించి అభినందించారు. నియోజకవర్గ వ్యాప్తంగా





తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళా నాయకురాలు యువత తెలుగు తమ్ముళ్లు ఎన్నికల ఫలితాల విజయాన్ని అంబరానీశీటే ఎలా సంబరాలు జరుపుకున్నారు.

టిడిపి ఎంపీటీసీ అభ్యర్థి సింధు శ్రీ అనిల్ చౌదరి ఘన విజయం
గజమాలతో శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు కీ ఘన సన్మానం

– నియోజకవర్గంలోనే అత్యధిక 1216 ఓట్ల భారీ మెజారిటీతో ఈస్ట్ కోడిపల్లి ఎంపీటీసీ స్థానం కైవసం

కళ్యాణదుర్గం 07 నవంబర్ మనం న్యూస్ : తెలుగుదేశం పార్టీ విజయ పరంపరలో మరో ఘన విజయం నమోదైంది. శాసనసభ్యులు శ్రీ అమిలినేని సురేంద్ర బాబు ఆశీస్సులతో, కళ్యాణదుర్గం మండలం ఈస్ట్ కోడిపల్లి ఎంపీటీసీగా టీడీపీ అభ్యర్థి, ఎంపీపీ అభ్యర్థి సింధు శ్రీ అనిల్ చౌదరి 1216 ఓట్ల భారీ మెజారిటీతో అఖండ విజయాన్ని సాధించారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలోనే అత్యధిక మెజారిటీతో విజయం సాధించడం విశేషంగా నిలిచింది. ఈ చారిత్రాత్మక విజయంతో తెలుగు తమ్ముళ్లలో నూతనోత్సాహం వెల్లివిరిసింది. పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాల్లో మునిగిపోయారు. ఈ సందర్భంగా భారీ గజమాలతో సింధు శ్రీ అనిల్ చౌదరిని ఘనంగా సన్మానించారు. ఎంపీపీ అభ్యర్థి సింధు అనిల్ చౌదరి, టీడీపీ నాయకులు కార్యకర్తలు ఈ విజయాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు నాయకత్వం, ఆశీస్సులు, పార్టీ శ్రేణుల సమష్టి కృషి ఈ విజయానికి మరింత బలాన్నిచ్చాయని తెలుగు తమ్ముళ్లు హర్షం వ్యక్తం చేశారు. 1216 ఓట్ల భారీ మెజారిటీ.. నియోజకవర్గంలోనే అగ్రస్థానం.. ఈస్ట్ కోడిపల్లిలో పసుపు జెండా రెపరెపలు తో ఎగరవేశారు.





